కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 12 విశాఖపట్నం, 13 అక్టోబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00




## కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళ్లు: సీఎం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను కేటాయించామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 80 శాతం ఇళ్లు పూర్తిచేశామని

(మిగతా 2లో)

## యాసిడ్ దాడి ఘటనలో 117 రోజుల్లోనే తీర్పు

### నిందితులకు యావజ్జీవ కారాగారం



**ఏలూరు:** నేరానికి శిక్ష తప్పదు అది ఐపిసి సెక్షన్ల ప్రకారం అయినా భగవంతుని కోర్టులో నైనా అని చాలా మంది నమ్ముతుంటారు. ఇలా పైన భగవంతుడు ఉన్నాడు అని కోవటం ధైర్యం కోసం మరోవైపు ఖచ్చితంగా తనకు దేవుడు న్యాయం చేస్తాడని నమ్మటం కూడా కావచ్చు. కాని ఎపుడో ఏదో జరుగుతుందని కాదు నేరం జరిగిన 117 రోజుల్లో కేసు ట్రయల్స్ పూర్తి చేసుకుంది. నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు చేసింది కోర్టు. ఏలూరు వివాహితపై జరిగిన యాసిడ్ దాడి, ఆమె మృతి ఘటనపై నమోదైన కేసులో వచ్చింది ఈ తీర్పు. ఖచ్చితంగా ఈ తీర్పు మహిళలపై జరుగుతున్న ఘటనలకు చెక్ పడుతుందని నేరస్తులు భయపడేలా చేస్తుందంటున్నారు న్యాయవాదులు.

ఏపీలో మహిళల రక్షణ

(మిగతా 2లో)

## నర్సీపట్నం, మెహెర్ బాబా కేంద్రం 4వ వార్షికోత్సవం



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం, అవతార్ మెహెర్ బాబా 4వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 13 వ తేదీ శుక్రవారం జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేరోజు ఉదయం పట్టణంలో నగర సంకీర్తన తో ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి సహవస కార్యక్రమం, సంకీర్తనలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, రణస్థలం ,విజయనగరం, చీపురుపల్లి, పాలకొండ, విశాఖపట్నం, తాటిచెట్లపపాలెం, తుంపాలా, అనకాపల్లి, రేవిది, నర్సీపట్నం కేంద్రంలో బాబా ప్రేమికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి బాబా ప్రేమికులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్న సమయంలో 1.00 గంటలకు బాబాకి ప్రేమ విందు తో కార్యక్రమాన్ని ముగిస్తునన్నట్లు తెలిపారు.

## పరిశోధన రంగంలో రాణించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫార్మ డి కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు పరిశోధన రంగంలో అడుగిడాలని కెజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ అన్నారు. గురువారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఫార్మ డి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ నూతన ఔషధాలు, మూలకాల అన్వేషణ జరిపే దిశగా కృషిచేయాలని సూచించారు. వైద్యులతో అనుసంధానంగా పనిచేయాలన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తిచేసిన తరువాత సమాజానికి మనం ఏ విధంగా



ఉపయోగపడగలం అనే ఆలోచన కలిగి ఉండాలన్నారు. ప్రపంచం నిత్యం మార్పులకు

(మిగతా 2లో)

## చంద్రబాబు బెయిల్ పిటీషన్ 17కి వాయిదా.!



స్కిల్ స్కాంలో బెయిల మంజూరు చేయాలని కోరుతూ చంద్రబాబు ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ ఈ రోజు విచారణకు వచ్చింది. ఈ కేసులో విచారణ చేస్తున్న ఏసీబీ కోర్టు చంద్రబాబు బెయిల్ పిటీషన్ తిరస్కరించింది. దీంతో, బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ పిటీషన్ పైన కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించిన న్యాయస్థానం విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

**హైకోర్టులో బెయిల్ పిటీషన్:** చంద్రబాబు గత 34 రోజులుగా స్కిల్ కేసులో రాజమండ్రి జైలులో రిమాండ్ లో ఉన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు క్వాష్ పిటీషన్ పైన ప్రధానంగా చంద్రబాబు న్యాయవాదులు ఫోకస్ చేసారు. సుప్రీంకోర్టులో క్వాష్ పిటీషన్ పైన విచారణ కొనసాగుతోంది. రేపు (శుక్రవారం) సుప్రీంలో ఈ కేసు మరోసారి విచారణకు రానుంది. ఈ సమయంలోనే స్కిల్ కేసులో చంద్రబాబు ఏపీ హైకోర్టులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటీషన్ దాఖలు చేసారు. ప్రధాన వ్యాజ్యంపైన విచారణ తేలేంతవరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. హైకోర్టు న్యాయమూర్తి ఈ పిటీషన్ పైన కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీకి సూచిస్తూ ఈ నెల 17వ తేదీకి కేసు వాయిదా వేసారు. ఇదే కేసులో సీఐడీ కసట్డీ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ ను ఏసీబీ కోర్టు కొట్టేసిన అంశాన్ని పిటీషన్ లో పేర్కొన్నారు.

విచారణ వాయిదా:స్కిల్ కేసులో ఇప్పటికే దర్యాప్తు సంస్థ సాక్ష్యాధారాలను సేకరించదని వివరించారు. తమ వాదనను పరిగణలోకి తీసుకోకుండా ఏసీబీ కోర్టు బెయిల్ పిటషన్ కొట్టివేసిందని హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ లో పేర్కొన్నారు. ప్రజా జీవితం లో ఉన్న తాను చట్టాన్ని గౌరవించే వ్యక్తినని చంద్రబాబు తన బెయిల్ అభ్యర్ధన పిటీషన్ లో వివరించారు. కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని తనకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. ఈ పిటీషన్ పైన సీఐడీ తరపు న్యాయవాదులు సైతం తమ వాదనలు వినిపించనున్నారు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ కేసులో ముందస్తు బెయిల్ పిటీషన్ లో హైకోర్టు సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది.

కోర్టు నిర్ణయంపై

(మిగతా 2లో)

## దసరా ఉత్సవాలకు పీఠాధిపతులను ఆహ్వానించిన బెజవాడ కనకదుర్గ దేవస్థానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ఛైర్మన్ రాంబాబు, పండితులు గురువారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. కనకదుర్గమ్మ అమ్మ వారి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములకు

(మిగతా 2లో)






## తాళ్లపాలెంలో కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో రెండు దశాబ్దాల కాలంగా పూర్తికాని కళ్యాణమండపం విష యంలో సరిగ్గా ఇదే జరిగింది. సు మారు 20 సంవత్సరాలుగా అసం పూర్తిగా మిగిలిపోయిన తాళ్లపాలెం కళ్యాణ మండప నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందించారు మంత్రి అమర్నాథ్. 2004వ సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనివార్య కారణాలవల్ల అప్పట్లో ఈ నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కళ్యాణ మండప నిర్మాణం పట్ల ఆసక్తి చూప లేదు. గత ఎన్నికల సమయంలో అనకాపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అమర్నాథ్ దృష్టికి స్థానికులు ఈ సమస్యను తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన ఆయన తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కళ్యాణ మండప నిర్మా ణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకి కరోనా విజృంభించడంతో దీనికి సంబంధించిన పనులు చేపట్ట లేకపోయారు. పరిస్థితులు అనుకూ లించిన అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ కళ్యాణ మండపం నిర్మాణం పై దృష్టి సారించారు. వెను వెంటనే ఆయన అరబిందో ఫార్మా కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించి సిఎస్ఆర్ నిధులను ఈ కళ్యాణ మండప నిర్మాణం పూర్తి చేయడానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దాంతో స్పందించిన అరబిందో యాజ మాన్యం 50 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆధునిక కళ్యాణ మండపాన్ని నిర్మించి ఇచ్చింది. ఈ కళ్యాణ మండపానికి మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు బహుళ ప్రయోజన సామాజిక భవనంగా నామకరణం చేశారు. ఈ కళ్యాణ మండపాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించిందని అందుకే అభివృద్ధి కార్యక్రమాలు ఏవి జరగలేదని అన్నారు. ఈ ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి విధులు కేటాయించమని అరబిందో ఫార్మా అధినేత నిత్యానంద రెడ్డిని తాను కోరినప్పుడు అనకాపల్లి నియో జకవర్గానికి రెండున్నర కోట్ల రూపా యలు కేటాయిస్తామని చెప్పారని ఈ నిధులతో నియోజకవర్గంలో చేపట్టా ల్సిన అత్యవసర పనులను చేపట్టా మని అమర్నాథ్ వెల్లడించారు. అరబిందో ఫార్మా

(మిగతా 2లో)

# డైట్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ నందు "ఏ" గ్రేడ్ ను సాధించి, 2023-24 విద్యా సంవత్సరం నుండి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి స్వయం ప్రతిపత్తి హెూదాను పొందిందని డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడించారు. మన రాష్ట్రంలో ఈ ఘనత సాధించి, విద్యా రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు సంపాదించిన డైట్ కళాశాల యొక్క ప్రాముఖ్యతను అభినందిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విద్యా శాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి కళాశాల యాజ మాన్యంను సన్మానించారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ నందు "ఏ" గ్రేడ్ ను సాధించడం ద్వారా స్వయం ప్రతిపత్తి హెూదాను సంపాదించగలిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం లో ఉన్నత విద్యాకు పెద్ద పీట వేయడం చాలా హర్షణీయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ గుర్తింపు తమకు ఏంతో గర్వకారణమని మరియు కళాశాల అనుసరిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాలకు ఇది నిదర్శ నమని వివరించారు. విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లా డుతూ మన రాష్ట్రంలో కేవలం 84 కళాశాలలు మాత్రమే ఈ ఘనత సాధిం చాయని అందులో డైట్ కళాశాల అవలంబిస్తున్న ప్రణాళికలు, విద్యా భోదన ప్రక్రియలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని , వీటిని మరిన్ని కళాశాలలు ఉపమానంగా తీసుకుని ఆచరిస్తే మన రాష్ట్రం కూడా విద్యా రంగంలో అత్యు త్తమ స్తానం లో ఉంటుందని వ్యక్తపరి చారు. ఈ సందర్భంగా మిగతా కళాశాల లకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ నందు "ఏ" గ్రేడ్ ను సాధించడం కోసం డైట్ కళాశాలను మార్గనిర్దేశం చేయవలసినది గా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్ కు 5543 విశ్వ విద్యాలయాలు మరియు కళాశాలలు పోటీ పడగా అందులో డైట్ కళాశాల ప్రతిష్టాత్మకమైన 151-300 బ్యాండ్ ర్యాంకింగ్ ను సాధిం చడం, అఖిల భారత సాంకేతిక విద్యా పరిషత్ అనుబంధ సంస్థ అయినటు వంటి ఎడ్యు స్కిల్స్ ద్వారా డైట్ కళాశాల అధిక సంఖ్య లో విద్యార్థులకు ఇంటర్న్షిప్స్ ను పూర్తి చేయించినందుకు గాను జాతీయ స్థాయిలో 31 వ ర్యాంకును సాధించడం , కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ కు అనుబంధ సంస్థ అయినా ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కళాశాలల్లోని నూతన ఆవిష్కరణలు మరియు స్టార్ట్అప్స్ లను పరిగణలోకి తీసుకుని అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే రేటింగ్ కోసం 131 కళాశాలలు పోటీ పడగా అందులో డైట్ కళాశాల అత్యధికమైన 4 స్టార్ రేటింగ్ ను సొంతం చేసుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ము మొత్తానికి కేంబ్రిడ్జి విశ్వవిద్యా లయం వారు ఆంగ్ల భాషపై తర్ఫీదు ఇస్తూ ఆంగ్ల భాష లో సర్టిఫికెట్ కోర్సులు అయిన బిజినెస్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ సెర్టిఫికేషన్ కార్యక్రమానికి డైట్ కళాశాల ఏకైక నోడల్ సెంటర్ గా వ్యవహరిం చడం వంటి ఎన్నో అత్యున్నత ప్రమాణా లను పరిగణలోకి తీసుకుని నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారు డైట్ కళాశాల కు "ఏ" గ్రేడ్ ను అందించారని సగర్వంగా తెలియజేసారు

| | |
|---|---|
| పంచాంగం | శుక్రవారం 13-10-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం వర్షరుతువు<br>భాద్రపద మాసం |

**తిథి : బ.చతుర్ధశి రా. 08.56**

**నక్షత్రం : ఉత్తర ప. 2.36**

**వర్జ్యం :రా.011.44ల 02.57**

### ఈ పండుగ సీజన్‌లో, ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్‌ఫోన్‌లను ఫ్లిప్‌కార్ట్ వావ్ డీల్స్ మరియు సరసమైన 5జి పరికరాలతో అప్‌గ్రేడ్ చేయవచ్చు !

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో పండుగ సీజన్ అనేది వేడుకలకు పర్యాయపదంగా ఉంటుంది. ఇక మనలో చాలా మందికి కొత్త గాడ్జెట్‌లకు, ప్రధానంగా స్మార్ట్‌ఫోన్‌లకు అప్‌గ్రేడ్ కావటానికి ఇది సీజన్ గా కూడా నిలుస్తుంటుంది. భారతదేశ స్వదేశీ ఇ-కామర్స్ గమ్యస్థానమైన , ఫ్లిప్‌కార్ట్ తమ వినియోగదారులకు అసాధారణమైన విలువను అందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది మరియు ప్రీమియం ,సరసమైన స్మార్ట్‌ఫోన్‌ల యొక్క విస్తృత ఎంపిక కోసం గో-టు డెస్టినేషన్‌గానూ మారింది. ఫ్లిప్‌కార్ట్ తమ కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌ఫోన్ అవసరాలను తీర్చడానికి , అనేక రకాల పరికరాలను అందించడం కోసం వివిధ రకాలైన చెల్లింపు ఎంపికలు, విక్రేతలు అందించే అద్భుతమైన డీల్‌లు మరియు మొత్తంగా మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఫ్లిప్‌కార్ట్ యొక్క 'బిగ్ బిలియన్ డేస్' మిలియన్ల మంది భారతీయ కస్టమర్‌లు, ఎంఎస్ఎంఈలు, కళాకారులు, బ్రాండ్‌లు మరియు పెద్ద పర్యావరణ వ్యవస్థకు విలువ మరియు సౌకర్యాన్ని అందించడం ద్వారా పండుగ స్ఫూర్తిని పొందుతుంది. మా 500 మిలియన్లకు పైగా నమోదిత కస్టమర్ల నుండి విలువైన సూచనలను పొందడం ద్వారా, ఫ్లిప్‌కార్ట్ బ్రాండ్‌లు మరియు విక్రేతలు తన ప్లాట్‌ఫామ్‌కు సంబంధిత ఆఫర్‌లను తీసుకురావడానికి వీలు కల్పిస్తుంది. వినూత్న సాంకేతికత, వైవిధ్యమైన, సరసమైన చెల్లింపు ఎంపికలు మరియు నిజంగా అందుబాటులో ఉన్న మార్కెట్ ప్లేస్ ద్వారా, ఫ్లిప్‌కార్ట్ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తోంది.

స్మార్ట్‌ఫోన్ షాపింగ్ అవసరాల కోసం ఉత్తమ ఆఫర్‌లు: అమ్మకందారులు అందిస్తోన్న బహుళ డీల్స్‌తో పాటుగా అన్ని ఫోన్‌లలో బ్యాంక్ ఆఫర్‌లు, నో-కాస్ట్ EMI మరియు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ల వంటి కొనుగోలు ఎంపికల శ్రేణితో మరింత అందుబాటులో మరియు సరసమైనదిగా ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లను ఫ్లిప్‌కార్ట్ చేస్తోంది.

# కన్నుల పండువగా సామూహిక గృహప్రవేశాలు



విజయనగరం: పేదల సొంతింటి కల సాకారమయ్యింది. గృహోత్సవం కన్నుల పండువగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 41,499 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, బొబ్బిలి జగనన్న కాలనీలో 361 ఇళ్లలో గురువారం సామూహిక గృహప్రవేశ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించిన అనంతరం, ఇక్కడ ఐటిఐ కాలనీవద్ద నిర్మించిన జగనన్న కాలనీలో జిల్లా స్థాయి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికీ ఇళ్లు పథకం క్రింద జిల్లా వ్యాప్తంగా సుమారు 80వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో సుమారు 41,499 ఇళ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయ్యిందని తెలిపారు. మరో ఏడాదిలోగా మిగిలిన ఇళ్లను పూర్తి చేయడానికి కృషి చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే కాకుండా, అక్కడ నివాసం ఉండటానికి అనువుగా కాలనీల్లో త్రాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందని చెప్పారు. కాలనీల్లో ఉచితంగా విద్యుత్ కనక్షన్లను అందిస్తున్నామన్నారు. కనీసం 25 ఇళ్లు మంజూరైన జగనన్న కాలనీల్లో ఆర్చ్‌లను నిర్మిస్తున్నామని చెప్పారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇళ్ల పట్టాలను ఇవ్వడంతోపాటు ఇళ్లను నిర్మించి మహిళలను లక్షలాది రూపాయల విలువైన ఆస్తికి హక్కుదారులను చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కిందని అన్నారు. ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చిన రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నెల 14న కేంద్ర మంత్రి నారాయణ స్వామి చేతులమీదుగా, ఇప్పటికే ఎంపిక చేసిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపి తెలిపారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ ఇదొక చారిత్రాత్మక కార్యక్రమని పేర్కొన్నారు. జిల్లాలో 78,127 ఇళ్లు మంజూరు చేయగా, బొబ్బిలి నియోజకవర్గంలో 10,964 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4,165 ఇళ్లు లేఅవుట్లలో, 6,799 ఇళ్లు సొంత స్థలాల్లో మంజూరు చేసినట్లు తెలిపారు. మంజూరైన వాటిలో ఇప్పటివరకు 6,415 ఇళ్లు పూర్తి అయ్యాయని, వీటిలో 1,160 లేఅవుట్లలో, 5255 ఇళ్లు సొంత స్థలాల్లో నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. బొబ్బిలి ఐటిఐ కాలనీవద్దనున్న జగనన్న కాలనీలో 394 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో 361 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, సామూహిక గృహప్రవేశాలకు సిద్దం చేశామని తెలిపారు. రాష్ట్రంలో సొంత ఇళ్లు లేని నిరుపేదలు ఉండకూడదన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆ దిశగా అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు. తన నియోజకవర్గంలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో చేసిన అభివృద్దిని వివరించారు. బొబ్బిలి పట్టణానికి రూ.93.62 కోట్లతో త్రాగునీటి పథకాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. మహిళలకు అన్నిటా పెద్దపీట వేస్తూ, 50 శాతం కంటే అధికంగా పదవులు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని కొనియాడారు.

రాజాం ఎంఎల్‌ఏ కంబాల జోగులు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున గృహనిర్మాణ కార్యక్రమం మునుపెన్నడూ జరగలేదని చెప్పారు. వైఎస్ఆర్ హయాంలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం జరిగిందని, ఆయన తనయుడు జగన్ మోహనరెడ్డి హయాంలో అంతకంటే రెట్టింపు సంఖ్యలో ఇళ్ల నిర్మాణం, సంక్షేమ పథకాలు అమలు జరుగుతోందని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం ముఖ్యమంత్రి ప్రాధాన్యతాంశాలుగా పేర్కొన్నారు. జగన్ మోహనరెడ్డి హయాంలో సంక్షేమ పథకాల కారణంగా రాష్ట్రంలో ఆకలిచావులు, రైతుల ఆత్మహత్యలు లేవని, శాంతిభద్రతలు చక్కగా ఉండి, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎస్.వెంకట మురళీకష్ణారావు, వైస్ ఛైర్మన్లు జి.రమాదేవి, మురళీకృష్ణ, జెడ్‌పిటిసిలు శాంతకుమారి, పి.రాంబాబు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, ఆర్‌డిఓ శేషశైలజ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, గృహనిర్మాణశాఖ డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల సమావేశం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గములో రాంబిల్లి మండలం సీపీఎం పార్టీ మండల సమావేశాన్ని రుత్తల రాంబాబు అధ్యక్షతన గురువారం ఉదయం నిర్వహించినట్లు ఒక ప్రకట నలో ఆ పార్టీ నాయకులు మీడియాకు తెలిపారు. సమావేశంలో ముఖ్య అతిథు లుగా పాల్గొన్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ, కమిటీ సభ్యురాలు కె. లోకనాథం, బి.ప్రభావతిలు మాట్లా డుతూ నేవల్ బేస్ నిర్వాసితుల సమస్యలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నేవి నిర్వాసితుల ఆందోళన సమయంలో ఇచ్చిన హామీలు నేటికి కూడా నెరవేర్చకపోవడం అన్యాయ మంటూ ఇంకా పలు విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము,మండల శాఖా కార్యదర్శి జి.దేముడునాయుడు, అచ్యుతాపురం సీపీఎం నాయకులు కె.సోమునాయుడు,స్థానిక సిపిఎం నాయకులు ఆర్.రాంబాబు, ఎస్.నారా యణ రావు, సి.హెచ్. నూకన్న,సి.హెచ్ నూకరాజు,వై.రాము, సి.హెచ్.రామకృష్ణ, జి.రామలక్ష్మి, సి.హెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళ్లు: సీఎం

తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో గురువారం జగనన్న కాలనీలో ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

అనంతరం జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహన్ని ఆవిష్కరించిన సీఎం జగన్.. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కడుతున్నవి ఇళ్లు కాదు.. ఊళ్లు అనిచెప్పడానికి గర్వపడుతున్నానన్నారు. రాష్ట్రంలో 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 7 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, రాష్ట్ర వ్యాప్తంగా మరో 14.33 లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని చెప్పారు.

ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. సామర్లకో లేఅవుట్‌లో వెయ్యికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందని, లక్షల విలువ చేసే ఆస్తిని అక్క చెల్లెమ్మల చేతులో పెడుతున్నామని పేర్కొన్నారు. పేదలకు మంచి చేసే అవకాశం దేవును తనకు ఇచ్చినట్లు సీఎం తెలిపారు. నవరత్నాల్లోని ప్రతి పథకాన్ని బాధ్యతతో అమలు చేస్తున్నామని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమలవుతున్నాయని, పేదవాడి బతుకులు మార్చాలన్న తాపత్రయంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

'గత ప్రభుత్వం ఏనాడూ పేదల మీద కనికరం చూపలేదని సీఎం విమర్శించారు. పేదలకు మంచి జరగకుండా అడుగడుగునా అడ్డుపడ్డారని మండిపడ్డారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా చంద్రబాబు కోర్టులకు వెళ్లారని దుయ్యబట్టారు. వేలకోట్లు ఖర్చు చేసి పేదల ఇంటి కలను సాకారం చేస్తున్నామని.. పేద అక్కచెల్లెమ్మలకు శాశ్వత చిరునామా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.

### యాసిడ్ దాడి ఘటనలో 117 రోజుల్లోనే తీర్పు

కోసం ఇప్పటికే కఠిన చట్టాలు అమలులోకి తెచ్చారు. మహిళల విషయంలో తప్పు చేయాలంటేనే వెన్నులో వణుకు పుట్టే విధంగా చట్టాలను మార్చడమే కాక కఠిన శిక్షలు అమలు చేస్తున్నారు. ఆ క్రమణంలోనే మహిళల రక్షణ కోసం ఆంధ్ర ప్రదేశ్ దిశా చట్టాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చింది. ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేసి నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా పోలీసులు తీసుకుంటున్న చర్యలు తగిన ఫలితాలను అందిస్తున్నాయి. ఇటీవల ఏలూరులో ఓ వివాహితపై జరిగిన యాసిడ్ దాడిలో నిందితులకు ఘటన జరిగిన 117 రోజుల్లోనే పోలీసులు యావజ్జీవ శిక్షపడేలా చేశారు. ఏలూరు శ్రీరామ్ నగర్ లో ఫ్రాన్సిక అనే వివాహిత తన భర్తతో మనస్పర్ధలు కారణంగా తన తండ్రి ఇంటి వద్ద నివాసం ఉంటుంది. ఫ్రాన్సిక స్థానిక దంత వైద్యశాలలో రిసెప్షనిస్ట్ గా పని చేస్తుంది. అయితే ఫ్రాన్సిక సోదరి సౌజన్య కూడా తన భర్తతో గొడవపడి పుట్టింటిలోనే ఉంటుంది. ఏలూరు వన్ టౌన్ కు చెందిన బోడ నాగ సతీష్ తో సౌజన్య సన్నిహితంగా ఉంటుంది. అది గమనించిన ఫ్రాన్సిక తన సోదరీ సౌజన్యతో మాట్లాడవద్దని సతీష్ ని హెచ్చరించింది. సౌజన్యతో మాట్లాడకుండా ఫ్రాన్సిక అడ్డుపడుతుందని ఆమెపై సతీష్ కక్షపెంచుకున్నాడు. ఎలా అయినా ఆమెను చంపి అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేశాడు. పెయింటింగ్ పనులు చేస్తున్న తన స్నేహితులైన మోహన్, కిరణ్ ల సహాయంతో ఫ్రాన్సిక ను చంపాలనుకున్నాడు. ఫ్రాన్సిక ను చంపి తనకు అడ్డు తొలగిస్తే మోహన్, కిరణ్ లకు చెరొక 50 వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఫ్రాన్సికను యాసిడ్ పోసి చంపాలని నిర్ణయించారు. ఖాజా అనే వ్యక్తి సహాయంతో యాసిడ్ని కొని సిద్ధం చేశారు.

### పరిశోధన రంగంలో రాణించాలి

లోనవుతుందని, వీటిని ఆకళింపు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులకు ఇచ్చే నిజమైన బహుమతిగా నేటి గ్రాడ్యుయేషన్ డే నిలుస్తుందన్నారు. సామాజిక, నైతిక బాధ్యతను ఎప్పుడూ మరువరాదన్నారు.

ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వైద్యునికి, రోగికి మధ్య అనుసంధానంగా ఫార్మ డి విద్యను పూర్తిచేసిన వారు నిలుస్తారన్నారు. కళాశాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని ప్రత్యక్షంగా వినియోగించాలన్నారు. ఏపి డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ ఔషధాలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య కె.వి రమణ మూర్తి, ఆచార్య జి.గిరిజా శంకర్, వి.గిరిజా శాస్త్రి, కె.ఈశ్వరకుమార్, ఏకెఎం పవార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు బెయిల్ బెయిల్ పిటీషన్ 17కి వాయిదా

ఉత్కంఠ:ఇక, ఇప్పుడు హైకోర్టులో 17వ తేదీన స్కిల్ కేసులో బెయిల్ విచారణకు వస్తుండటంతో ఆ రోజు కోర్టు నిర్ణయం ఆధారంగా బెయిల్ పైన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అటు, సుప్రీంలో క్వాష్ పిటీషన్ పైన మూడ విడతలుగా సుదీర్ఘ విచారణ సాగింది. 17ఏ కేంద్రంగా ప్రధానంగా ఈ వాదనలు సాగాయి. గవర్నర్ అనుమతి లేకుండా అరెస్ట్ చేసారని..స్కిల్ కేసులో రిమాండ్ రిపోర్టు కొట్టి వేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. ఇంకా వాదనలు జరగాల్సి ఉంది. దీంతో, రేపటికి ఈ కేసును వాయిదా వేసారు. విచారణ తరువాత సుప్రీం క్వాష్ పిటీషన్ పైన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. ఈ సమయంలోనే హైకోర్టులో బెయిల్ పిటీషన్ పైన కోర్టు తాజా నిర్ణయంతో..ఇక, ఇప్పుడు రేపు సుప్రీంలో క్వాష్ విచారణపైన ఉత్కంఠ కొనసాగుతోంది.

### దసరా ఉత్సవాలకు పీఠాధిపతులను ఆహ్వానించిన బెజవాడ కనకదుర్గ దేవస్థానం

అందజేసారు. ఉత్సవాలను ప్రారంభించి, అమ్మవారి తొలి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈనెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### తాళ్లపాలెంలో కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన. మంత్రి అమర్నాథ్

యాజమాన్యం ఈ నియోజకవర్గ ప్రజలపై చూపిస్తున్న అభిమానానికి మంత్రి అమర్నాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కొద్ది నెలల కిందట కోటిన్నర రూపాయలు ఖర్చు చేసి 2500 మంది విద్యార్థినులకు సైకిల్స్ పంపిణీ చేశారని, తాను ప్రజా ప్రయోజనం కోరి ఎప్పుడు నిధులు కావాలన్నా మంజూరు చేస్తున్న అరబిందో ఫార్మా కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

అరబిందో ఫార్మా సంస్థ ప్రతినిధి గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యానికి కోట్లాది రూపాయలు తమ సంస్థ ఖర్చు చేస్తోందని, ఇప్పటి వరకు అనకాపల్లి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడానికి మూడున్నర కోట్ల రూపాయలు వరకు ఖర్చు చేశామని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, తాళ్లపాలెం, బంగారయ్యపాలెం గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడే ఈ కళ్యాణ మండపం మంత్రి అమర్నాథ్ చొరవతో పూర్తయిందని అన్నారు. మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని, గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, పూర్తి చేశారని ఆయన చెప్పారు. పార్టీ శ్రేణులు అమర్నాథ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు మాట్లాడుతూ, మంత్రి అమర్నాథ్ అనకాపల్లి నియోజకవర్గానికి ఎంతో మేలు చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ల పాలెం ఎంపీటీసీ లగిశెట్టి భవాని గణేష్, మండల పరిషత్ కో ఆప్షన్ అద్దంకి సత్యనారాయణ, చిన్ని రాజీవ్, చిన్ని వల్లభ నారాయణ రావు , వైస్ ఎంపీపీ నమ్మి మీనా, పెంటకోట జ్యోతి ,నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 13-10-2023

## తృప్తికి మించిన సంపద లేదు

ధనంతో ఈ ధరణిలో దేన్నైనా సాధించవచ్చునన్న మాట మనశ్శాంతి విషయంలో చెల్లదు. అవసరమైన వన్నీ అమరినప్పుడూ, కోరిన కోర్కెలన్నీ తీరినప్పుడూ ప్రశాంతంగా ఉండొచ్చు అనుకోవడం సహజం. కానీ ఆ ఆలోచనలోనే తేడా ఉంది. కావలసినవన్నీ పొందడం కన్నా అవసరం లేనివాటిని వదలడం వల్ల మనశ్శాంతి కలుగుతుందన్న విషయాన్ని అందరూ మర్చిపోతుంటారు. దాంతో అనవసరమైన వాటి సేకరణతో సంచి బరువై సంచితం పెరిగి ఆయాసం మిగులుతుంటుంది. ఇలా పరిణమించకూడదు అంటే పరిసరాలూ, పరిస్థితులకు అనుగుణంగా మానసిక దృక్పథాన్ని మార్చుకోవాలి. అందుకోసం కోరికలను విడిచిపెట్టాలని వేదోపనిషత్తులూ, పురాణేతిహాసాలూ, బుద్ధుడు, జినుడు తదితర మహనీయులు ఎందరు ఎన్ని విధాల చెప్పినా, స్వీయ అనుభవాలతో అర్థమైనా.. దాన్నెవరూ పట్టించుకోరు. ఆశ, కోరిక, తృష్ణ- ఇలా ఏ పేరైనా కావొచ్చు.. అది మదిలో రొదపెడుతున్నంత కాలం మనశ్శాంతి అనేది ఉయ్యాల్లో బిడ్డలాగా కళ్లెదుటే ఉన్నా కనిపించదు. దానికోసం ఎక్కడెక్కడో అన్వేషిస్తుంటాం. వెతుకులాట నిరంతరం సాగుతూనే ఉంటుంది.

**ఆశ అంతరిస్తేనే..**

జీవితంలో ఎంత సంపాదించినా, ఎన్ని సుఖాలు అనుభవిస్తున్నా ఆశ గనుక అంతరించకపోతే అశాంతే కలుగుతుంది. మనశ్శాంతి దూరమౌతుంది. ఈ విషయాన్ని సాక్షాత్తు విష్ణుమూర్తే వామన అవతారంలో మనకు విశదపరిచాడు. కానీ దేవుడే దిగి వచ్చి చెప్పినా చెవికెక్కించుకోకపోవటం మనుషుల బలహీనత.

**వ్యాప్తిం బొందక వగవక**
**ప్రాప్తంబగు లేశమైనఉ బదివేలనుచుం**
**దృప్తిం జెందని మనుజుఉడు**
**సప్తద్వీపముల నయిన జక్కంబడునే**

అని ఎంత అరటిపండు ఒలిచి నోటికందించినట్లు వామనుడి మాటలను పోతన ఏనాడో చెప్పాడు. వచ్చిన చిక్కేమిటంటే.. దేవుణ్ణి ఆరాధిస్తామే కానీ ఆ తత్వాన్ని పట్టించుకోం. దొరికిన దాంతో సంతృప్తి చెందమన్న స్వామి బోధ వింటే మనశ్శాంతి మనల్ని వదిలి పొమ్మన్నా పోదు. కానీ ఏది ఉన్నా, ఎంత ఉన్నా తృప్తి చెందక.. ఇంకా ఇంకా కావాలంటూ తపన చెందుతుంటే పరిణామం ఎలా ఉంటుందో కూడా ఆ తర్వాతి పద్యంలోనే..

**'ఆశాపాశము దాగడున్ నిడుపు లేదంతంబు.. వా రాశిప్రావృత మేదినీ వలయ సామ్రాజ్యం..'** అంటూ చెప్పాడు. సర్వం చేజిక్కినా ఆశ అణగారదు. అంతులేని ఆశ అనే తాడు చివరికి అసంతృప్తి అనే ఉరితాడుగా మారుతుంది- అన్నది భావం. ఈ విషయాన్ని అర్థంచేసుకుంటే అశాంతి, నిరాశలు దూరమై మనశ్శాంతి మన కళ్ల ముందే కదలాడటం నిక్కం.

తృష్ణ ఎలాంటి వారినైనా పరాజయం పాలుచేసి అశాంతచిత్తుల్ని చేస్తుందని శ్రీరాముడు యోగ వాశిష్ఠంలో **'..మేరు సమం ప్రాజ్ఞమపి శూరమపి స్థిరమ్ తృణీ కరోతి తృష్ణికా నిమేషేణ నరోత్తమమ్...'** అన్నాడు. మేరుసమానుడైనా, మహాప్రాజ్ఞుడైనా, నరోత్తముడైనా.. కోరికల చేతిలో క్షణంలో ఓడిపోతాడు. ఓటమి మనశ్శాంతిని దూరం చేస్తుందని ఎవరూ వివరించనవసరం లేదు. కనుక కోరికలను జయించి, తృప్తితో జీవించడం నేర్చు కోవాలి. **'తృప్తికి మించిన సంపద లేదు. సాటిలేని ఆ సంపదే మనశ్శాంతి'**- అంటూ ప్రవచించారు శారదామాత కూడా.

**జారుడు మెట్లు..**

మనశ్శాంతి దూరమైందంటే ఈర్ష్యాద్వేషాలే ప్రధాన కారణాలు. అవి జారుడుమెట్ల లాంటివి. పైకి ఎక్కటానికి ఉపకరిస్తాయని భ్రమ కలిగిస్తాయి. కానీ ఏ ఒక్క మెట్టూ అందుకు పనికిరాదు. పైగా జారి కిందపడితే అథోగతే. ఎవరి మనసులో ఈర్ష్యా ద్వేషాలు ఉంటాయో వారికి మనశ్శాంతి దుర్లభం. ఎదుటివారి ఆనందాన్నీ, అభివృద్ధినీ చూసి ఓర్వ లేనివారికి మనశ్శాంతి దక్కకపోగా అశాంతే మిగులుతుంది. ఇతరుల సుఖసంతోషాలకు ఆటంకం కలిగిస్తూ, ఎదుటివారికి హాని తలపెట్టాలనే స్వభావం వదలనంత వరకూ మనశ్శాంతి మన దరిదాపుల్లోకి రాదన్నది అక్షర సత్యం. దుర్యోధనుడి ద్వేషభావం వల్లనే పాండవులు అరణ్యాల పాలై అష్టకష్టాలూ అనుభవించారు. అయితే దుర్యోధనుడు అంతఃపురంలో స్వర్గసౌఖ్యాలు అనుభవిస్తూ కూడా ఆనందాన్ని అనుభవించలేక దుఃఖసముద్రంలోనే కొట్టుమిట్టాడాడు. ఘోషయాత్ర సమయంలో అంతటి మానధనుడు ఘోర అవమానానికి గురై అశాంతితో రగిలిపోతూ కుమిలిపోయాడు.

**అది తాడు.. ఇది దీపం**

మనశ్శాంతి కావాలంటే ఎదుటివారిలో దోషాలు వెతకటం మానాలి. అంతంలేని పాశం లాంటి ఆశను వదలాలి. అప్పుడు తృప్తి అనే దివ్వె వెలుగుతుంది. ఆ చిరుదీపం కాంతిలో నిరాశ, నిస్పృహ లాంటి చీకట్లను తరిమేసి ఆనంద లోకానికి దారి చూపుతుంది. మనశ్శాంతి రూపంలో ఒక దీపంతో ఇంకో దీపాన్ని వెలిగించాలి. అలా సంతృప్తులైన వ్యక్తులు ఎదుటివారికి సాయంచేస్తూ ఔన్నత్యం సాధిస్తారు. అప్పుడిక తృప్తి తరువుకు మనశ్శాంతి పుష్పించి పరిమళిస్తుంది. అంతా శాంతి మయంగా విశ్వశాంతి సుమాలతో విరాజిల్లే సమాజం వర్ధిల్లుతుంది.

# పరవాడలో జగనన్న కాలనీ ప్రారంభోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నలపాలెం పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లినవరత్నాలు- పేదలందరికి ఇల్లులి రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల గృహల నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా గృహత్సవాలు లో భాగంగా గురువారం వై.ఎస్.ఆర్ జగన్ కాలనీ పరవాడ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ కాకినాడ జిల్లా సామర్లకోట నియోజకవర్గం, పెద్ద పురం గ్రామం లో వై.ఎస్ జగన్ చేతుల మీదుగా జగనన్న కాలనీ లు ను ప్రారంభిస్తున్న సందర్భంగా వెన్నలపాలెం ఏసి కళ్యాణమండపం లో ముఖ్య మంత్రి ప్రసంగం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెందుర్తి నియోజకవర్గం , పరవాడ మండలం వెన్నలపాలెం పంచాయతీ లో ప్రజలు తో పాటు కూర్చొని వీక్షిస్తున్న పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, అనకాపల్లి పార్లిమెంట్ సభ్యురాలు భిసెట్టి వెంకట సత్యవతి , ఎమ్మెల్సీ వరుదు కల్యాణి , జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర , ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు. అనంతరం గృహత్సవాలు శిలాఫలకం ప్రారంభించారు., ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేద వారికి ఇల్లు లేని పెదలందరికి ఇల్లు కల్పించటమే సీఎం జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యంమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తమ పాదయాత్రలో పేదవారి కష్టాలను చూసి పేదలందరికి ఇళ్ల పట్టాలను అందించే మహోన్నతమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కాలనీల ఏర్పాటు గతంలో బలహీన వర్గాల గృహ సముదాయాల్లా ఉండేవని, ఎలాంటి వసతులు లేని అగ్గిపెట్టెలాంటి, డబ్బాలాంటి ఇల్లు ఉండేవని ఇప్పుడు విశాలమైన రోడ్లు పార్కులు అత్యంత అధునాతన టెక్నాలజీతో బెడ్ రూమ్, పెద్ద హాలు, కిచెన్, వరండా, టాయిలెట్స్ సదుపాయాలు సమకూరుతున్నాయని అన్నారు. ప్రతి లబ్ధిదారుకు ఇల్లు కట్టించి , దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు తెల్లకార్డు అర్హతగా ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి విక్రయ దస్తావేజులు రూపంలో రిజిస్ట్రేషన్ చేసి అక్క చెల్లెమ్మలకు అందజేయడం ఒక విజన్ ఉన్న నాయకుడుగా జగనన్న చిరస్థాయిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. ఎవరికైనా అర్హత ఉండి కూడా ఇళ్ల పట్టా రాకపోతే వాలంటీర్లకు తెలియజేయాలని అప్లికేషన్ పెట్టిన 90 రోజుల్లో పట్టా ఇస్తామని చెప్పార. సుదీర్ఘ పాదయాత్రలో నవరత్నాల్లో చెప్పిన ప్రతి ఒక్కటీ అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేసి 99% లబ్ధి చేకూర్చారని ముఖ్యమంత్రినీ ప్రశంసించారు. ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుంచి ప్రతి క్షణం ఆయన ప్రజల కోసం పాటు పడుతున్నారని అని అన్నారు., అనకాపల్లి ఎంపీ బిశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ పేదల జీవిత కల అయినా సొంత ఇంటి నిర్మాణం కొరకు ఉచిత స్థలం ఇచ్చి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి రాష్ట్రమంతటా జగనన్న కాలనీలు నిర్మించి వారి జీవితంలో సంతోషకరమైన వాతావరణం తేవడమే ప్రధాన లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుంది అని, అదేవిధంగా పేదలకు ఇటువంటి ఇల్లు నిర్మించి ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ మోహమ్మద్ దివాన్,అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ , హౌసింగ్ పి.డి రామ రాణి, పంచాయతీ రాజ్ ఎస్సీ ఈ వీరం నాయుడు, ఆర్డబ్ల్యు ఈ ఈ నాగేశ్వరరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీవో హేమ సుందరరావు, తహసిల్దార్ కనకరావు, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు , తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీ భాగస్వామ్యంతో 'ఫైజర్ అటానమస్ టీమ్స్'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైజాగ్‌లోని గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) విశ్వవిద్యాలయంతో కలిసి 103 మంది విద్యార్థినులను తన మూడవ 'ఫైజర్ అటానమస్ టీమ్' (పిఏటి) ప్రోగ్రామ్ బృందంలో చేర్చుకుంది. 'ఫైజర్ అటానమస్ టీమ్' (పిఏటి) అనేది విద్యార్థినులకు మాత్రమే బ్యాచిలర్ ఆఫ్ కెమిస్ట్రీ డిగ్రీని అందించే కార్యక్రమం. ఇది మైక్రోబయాలజీపై దృష్టి సారిస్తూనే, అదే సమయంలో పరిశ్రమలోని వివిధ విధుల్లో ప్రయోగాత్మక అనుభవాన్ని పొందేందుకు వారికి అవకాశం కల్పిస్తూ, వారి అధ్యయనాలను తోడ్పాటు ఇస్తుంది. ఫార్మా/హెల్త్‌కేర్ సెక్టార్‌లో కెరీర్ కోసం మహిళా విద్యార్థినులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

ఫైజర్‌లో ఉపాధ్యక్షుడు మరియు ఫైజర్ గ్లోబల్ సప్లై సైట్ లీడ్ మురళీధర్ శర్మ మాట్లాడుతూ, "ఫైజర్ అటానమస్ టీమ్స్' ప్రోగ్రాం అనేది ఇండక్ట్ చేసిన 3 బ్యాచ్‌లలో భవిష్యత్తులో పనిచేసే నిపుణుల కోసం ఉత్తమమైన, అత్యంత ప్రాధాన్యమైన అభ్యాస అనుభవాలను రూపొందించేందుకు ప్రయత్నించే ఒక సాధికారత కార్యక్రమం. ఇందులో పాల్గొనేవారు తమ బ్యాచిలర్ డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే ఫార్మా తయారీకి సంబంధించిన అన్ని విభాగాలలో మూడేళ్ల అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది.

'ఫైజర్ అటానమస్ టీమ్' (పిఏటి) కార్యక్రమం 2022లో 47 మంది విద్యార్థులతో ప్రారంభమైంది. అది 2023లో అదనంగా 120 మంది విద్యార్థులకు విస్తరించింది. నేడు మరో 103 మంది విద్యార్థులు పరిశ్రమ నిర్వహించే విద్యా కార్యక్రమంలో చేరారు.

దీని గురించి ఫైజర్ గ్లోబల్ సప్లై ఇండియా డైరెక్టర్-పీపుల్ ఎక్స్‌పీరియన్స్ రవికిరణ్ తీగల మాట్లాడుతూ, "గత రెండు బ్యాచ్‌లలో, ఆధునిక పని సెట్టింగ్‌లో బహుళ నైపుణ్యాలను పొందే అవకాశాన్ని 'ఫైజర్ అటానమస్ టీమ్' (పిఏటి) ప్రోగ్రామ్ విద్యార్థులకు ఎలా అందించిందో మేము చూశాము. రోగనిర్ధారణ అధ్యయనం, నాలుగు దశల ఎంపిక ప్రక్రియ, శిక్షణ మరియు ఎంచుకున్న విద్యార్థులను సమగ్ర పద్ధతిలో అభివృద్ధి చేయడంతో సహా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నప్పుడు శాస్త్రీయ విధానాన్ని అవలంబించడంతో పాటు, కోర్సు పరిశ్రమ ప్రమాణానికి సరిపోయేలా చూసేందుకు ఫైజర్ కోర్సును అప్‌డేట్ చేస్తూనే, కార్యక్రమాన్ని మరింత బలపరుస్తుంది." అని వివరించారు.

"ఫైజర్ ఇక్కడి విద్యార్థినులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తూ, శ్రామికశక్తిలో వారిని ఏకీకృతం చేసేందుకు ఈ అవకాశాన్ని కల్పిస్తోంది. మా విద్యార్థినులు ఈ రంగంలోని నిపుణుల నుంచి నేర్చుకుని ఎదిగేందుకు అలాగే, సైన్స్ రంగంలో తమను తాము విద్యాపరంగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుంది" అని గీతంలో డీన్ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ పేర్కొన్నారు.

'ఆడబిడ్డకు చదువులో తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చినందుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు" అని గీతంలో నూతన ప్రో వీసీ, ప్రొఫెసర్ బి. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# బాధ్యతతో విధులు నిర్వహించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి మంచి ప్రతిభ కనబరచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇటీవల మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, జివిఎంసి ఉన్నతకి ఎంతో కృషి చేసిన ఉద్యోగులు వివిధ ఆరోగ్య సమస్యలతో సర్వీస్ లో ఉండగా అకాల మరణం పొందిన కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఇద్దరు వర్క్స్ ఇన్స్పెక్టర్లకు, ఒక మజ్దూర్ కు, ముగ్గురు పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామక పత్రాలను ఆమె అందించారు. కారుణ్య నియామక పత్రాలను అందుకొని ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ విధి విధానాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ జివిఎంసి ఉన్నతకి కృషి చేయాలని ఆమె నియామక పత్రాలను స్వీకరించిన వారందరికీ సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాంపు విలువ పెంపుపై లాయర్ల నిరసన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** కోర్టులో ఫైల్ చేసే పిటీషన్ మీద అంటించే వెల్ఫేర్ స్టాంప్ విలువ ఊహించే లేని విధంగా పెంచేశారనీ ఈ పెంపు వలన కక్షి దారులు మీద భారం పడుతుందని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా బుధవారం చోడవరం బార్ అసోసిషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి స్టాంపు విలువ తగ్గించాలంటూ నినాదాలు చేశారు.

# ఊరు వాడ ఆరోగ్య రక్ష - జగనన్న ఆరోగ్య సురక్ష అంటున్న అవంతి



**భీమిలి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో కృష్ణాపురం - చిప్పాడ పంచాయతీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా అవంతి గారు సరస్వతీ దేవి గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు సుమాంజలి ఘటించి అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన స్టాల్స్ ను - వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - పంచాయతీ రాజ్ శాఖ ఆర్ & బి రోడ్డు నుండి ఆరోగ్య కేంద్రం వరుకూ చిప్పాడ పంచాయతీ లో MGNREGS అంచనా విలువ 13.00 లక్షలు రూ నిధులతో తో సిసి రోడ్డు నిర్మాణం కి అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.

కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతీ వ్యక్తి కి నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని,ఈ సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకువచ్చిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని,వైద్యులు ఇంటింటి కి వెళ్ళి ప్రతీ ఒక్కరికి వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య వివరాల్ని నమోదు చేసి వారికి కావల్సిన వైద్య సేవలు అందిస్తారని,ఈ సురక్ష కార్యక్రమం వాడ వాడలా ఓ ఉద్యమం లా సాగుతుందని, అంతేకాక వేలాది రూపాయలు ఖర్చు చేసే వైద్య సేవలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అని ఇంత చక్కని అవకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఈ సురక్ష వలన కలిగే ఉపయోగాలు గడప గడపకు వెళ్ళి ప్రజలకు నాయకులు వాలంటీర్లు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచిస్తూ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది - మండలం యంపిపిలు - వైస్ యంపిపిలు - జెడ్పిటిసిలు - సర్పంచ్‌లు - యంపిటిసి లు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నా మట్టి నా దేశం లో భాగంగా మట్టి సేకరణ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం నాడు ఎంపీడీవో అప్పలనాయుడు ఆధ్వర్యంలో నా దేశం నా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి బోదెపు గోవింద్ పాల్గొని మండలంలో గల వివిధ గ్రామాల నుంచి సేకరించిన మట్టినంతా ఒక మట్టి కుండలో వేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృతవాటిక నిర్మాణానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది దేవి శ్రీ ప్రసాద్,ఎన్ ఆర్ జి ఈ ఎస్ ఏపీఎం ఎరకయ్య,వెలుగు ఏపీఎం జి.ఎస్.రాణి, పులపర్తి ఎంపీటీసీ నూకేశ్వరరావు,వైసీపీ గ్రామీణ అధ్యక్షులు కొల్లి త్రినాధ్,వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము,మర్రి రాజు,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రులలో ఈ విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి



, హిందూ సంస్కృతిలో అత్యంత విశిష్టమైన పండుగ నవరాత్రులు రాబోతున్నాయి. ఆశ్విన్ మాసంలోని శుక్ల పక్ష నవరాత్రిని శారదియ నవరాత్రి అని కూడా అంటారు, ఆ తర్వాత విజయదశమి పండుగ కూడా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవి ఆరాధన మరియు అపరిమిత భక్తితో నిండి ఉన్నాయి.

ఈ ఏడాది శారదీయ నవరాత్రులు అక్టోబర్ 15 నుంచి ప్రారంభమై అక్టోబర్ 24న దసరాతో ముగుస్తాయి. ఈ నవరాత్రులలో తల్లి అంబే ఆరాధనలో అఖండ నాగలితో పాటు ఉపవాసం, పూజలు చేయాలనే నియమం ఉంది. కానీ ఇంటికి వచ్చిన తల్లికి కోపం రాకుండా ఉండాలంటే ఒకరి ప్రవర్తన మరియు కొన్ని చర్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ శారదీయ నవరాత్రులలో ఏమి చేయాలో మరియు ఏమి చేయకూడదో తెలుసుకోండి -

**పొరపాటున కూడా ఈ పనులు చేయకండి**

**తామసిక్ ఆహారం తినకూడదు**

నవరాత్రుల తొమ్మిది రోజులు అత్యంత పవిత్రమైన రోజులలో పరిగణించబడతాయి మరియు ఈ రోజుల్లో మాంసాహారం తినడం నిషేధించబడింది, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో. ఇంట్లో ప్రతిరోజూ మా దుర్గను పూజించడంతో పాటు, తామసిక్ ఆహారం లేదా మద్యం తీసుకోకుండా జాగ్రత్త వహించండి.

**తోలు వస్తువుల ఉపయోగించకూడదు**

నిజమైన తోలు జంతువుల చర్మంతో తయారు చేయబడింది. అటువంటి పరిస్థితిలో, నవరాత్రి సమయంలో, మీరు తోలు వస్తువులను ఉపయోగించకుండా జాగ్రత్త వహించండి. ఇది అపవిత్రమైనది మరియు దాని ఉపయోగం ఇంట్లో ప్రతికూలతను తీసుకురావచ్చు మరియు మాతృ దేవతకు కోపం తెప్పించవచ్చు.

**ఆహార వృధాను నివారించండి**

ఏదైనా మతపరమైన కార్యక్రమంలో, మనకు అవసరమైన దానికంటే ఎక్కువ ఆహారాన్ని తయారు చేయడం అలవాటు. అయితే నవ రాత్రులలో ఆహారం వృధా కాకుండా చూసు కోవాలి. ఎక్కువ ఆహారం ఉంటే, అది తాజాగా ఉన్నప్పుడే అవసరమైన లేదా తల్లి ఆవుకి తినిపించండి.

**గోళ్లు మరియు జుట్టు కత్తిరించవద్దు**

హిందూ మత విశ్వాసం ప్రకారం, ఉపవాస సమయంలో గోళ్లు లేదా జుట్టు కత్తిరించకూడదు. నవరాత్రి కూడా తొమ్మిది రోజుల ఉపవాస పండుగ, కాబట్టి ఈ కాలంలో కూడా జుట్టు మరియు గోర్లు కత్తిరించడం మానుకోండి.

**నవరాత్రులలో ఈ పని చేయండి**

**సాధారణ స్నానం**

నవరాత్రుల తొమ్మిది స్వచ్ఛతకు చిహ్నాలు. అటువంటి పరిస్థితిలో, ఈ కాలంలో, ఇంటి శుభ్రతతో పాటు, శారీరక పరిశుభ్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించండి. ప్రతిరోజూ ఉదయాన్నే స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించి మాతృమూర్తిని పూజించి, ఆమెను ధ్యానించాలి.

**కోపాన్ని నియంత్రించుకోవాలి**

నవరాత్రుల పవిత్ర తొమ్మిది రోజులలో, ఒకరి ప్రవర్తనమరియుఇంద్రియాలను కూడా నియంత్రిం చుకోవాలి.ఈ సమయంలో కోపం, దురాశ, అసూయ, అనుబంధం, మోహం, అసత్యాలు వంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి మరియు మనస్సులో అలాంటి ఆలోచనలు కూడా తీసుకు రాకూడదు.

**పూజా నియమాలను పాటించండి**

నవరాత్రుల తొమ్మిది రోజులలో మా దుర్గాని పూజించే నియమాలను సరిగ్గా అనుసరించండి. మీరు పగలని భూమిని తగలబెడితే, తొమ్మిది రోజుల పాటు ఇంటిని ఖాళీగా ఉంచవద్దు. దీనితో పాటు ఉదయం మరియు సాయంత్రం నిజమైన భక్తితో మాతృమూర్తిని పూజించండి.

# బతుకమ్మ పూలలో దాగి ఉన్న ఔషద గుణాలు



బతుకమ్మ తెలంగాణాలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ. ఈ పండుగ సెలబ్రేషన్ అంతా పువ్వులలోనే దాగి ఉంటుంది. బతుకమ్మను అలంకరించడానికి పువ్వులు వాటి ప్రత్యేక రంగులతో అందాన్నే కాదు, వాటి ఔషద గుణాలతో ఆరోగ్యాన్నీ ఇస్తాయి. ఏ పువ్వుకు ఎలాంటి ఔషద గుణాలున్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

తెలంగాణాలో నవరాత్రి ఉత్సవాలు మరి కాస్త ముందుగానే ప్రారంభం అయిపోతాయి. బతుకమ్మ అంటే సంబరాలు... బతుకమ్మ పూజలు.. జానపద పాటలు.. ఆడపడుచుల ఆటలతో సంబరాలు అంబరాన్ని అంటుతాయి. సాధారణంగా మనం ఏ శుభకార్యమైనా..పండుగలలైనా దేవుళ్లని పూజించేందుకు పూలను ఎక్కువగా వాడుతుంటాం.

అయితే ఈ బతుకమ్మ పండుగలో పూలనే గౌరమ్మగా మలిచి పూజించడం ప్రత్యేకత. అందుకు వాడే పూలలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. వాటి వల్ల మన ఆరోగ్యానికీ మంచి జరుగుతుంది. మరి బతుకమ్మను అలంకరించడంలో ఎక్కువగా ఉపయోగించే పూలేమిటో, వాటిలో దాగి ఉన్న ఔషధ గుణాలేమిటో ఇక్కడ తెలుసుకుందాం.

**బంతి, చామంతులు :**

ఏ పండగలో అయినా కలర్ ఫుల్ గా కనబడేవి బంతి, చామంతి పూలు. ఈ రెండు రకాల పువ్వులను ఇంటి అలంకరణ కోసం ఎక్కువగా వాడుతుంటారు. అలాగే బతుకమ్మను అలంకరించడానికి వీటికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ పువ్వుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, పెస్ట్ రెపల్లెంట్‌గా పని చేస్తాయి. అలాగే మన శరీరంలో పాదాలు, కళ్లు, నోరు, చర్మంపై వచ్చే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు బెస్ట్ మెడిసిన్ గా ఉపయోగపడతాయి.

**గుమ్మడి పూలు :**

ఇక గుమ్మడి పువ్వులు గురించి అయితే చెప్పక్కరలేదు. పెద్దగా ఆరెంజ్ కలర్ లో ఆకట్టుకునే గుమ్మడి పువ్వులు పల్లెల్లో ఎక్కువగా దొరుకుతాయి. బతుకమ్మను తయారు చేయడానికి ప్రత్యేకంగా తెచ్చుకునే పూలలో గుమ్మడి పూలు ఒకటి. గుమ్మడి పువ్వుల్లో విటమిన్ ఏ, సీలు ఎక్కువగా ఉంటాయి. దీని శాస్త్రీయ నామం కుకురబిటా పెపో. పొడి చర్మం ఉన్న వారు దీన్ని లేపనంగా వాడటం వల్ల ఆ సమస్య నుంచి బయటపడవచ్చు. అలాగే ఇది వృద్ధాప్యంలో వచ్చే నొప్పుల నుంచి కాపాడుతుంది. ప్రోస్టేట్ గ్రంధి ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది.

**తంగేడు పూలు :**

పురాతన కాలం నుండి ఈ పువ్వులను ఆయుర్వేదంలో ఎక్కువగా వాడుతున్నారు. ఈ తంగేడు పువ్వు తెలంగాణ రాష్ట్ర పుష్పంగా ఉంది . బతుకమ్మను అలంకరించడంలో ఈ తంగేడు పువ్వులను కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. దీని శాస్త్రీయ నామం కాసియా అరిక్యులాటా. ఆయుర్వేద వైద్యంలో దీన్ని ఔషధంగా ఉపయోగించే అలవాటు ఉంది. మలబద్ధకం, మూత్ర నాళ సమస్యలు, డయాబెటీస్ లాంటి వాటికి మందుగా దీన్ని వాడతారు. అలాగే నెలసరి సరిగ్గా రాని స్త్రీలు దీన్ని మందుగా వాడటం వల్ల ఈ సమస్య నుండి బయట పడుతారు. కీళ్ల నొప్పులకూ దీన్ని మందుగా వాడతారు. దీన్ని కషాయంగా చేసుకుని తాగడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది.

**గునుగు పూలు :**

గునుగు పూలు, ఆకుల్లో ఎన్నో ఔషధ లక్షణాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా వీటి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియాల్, యాంటీ డయాబెటిక్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. వీటి ఆకులను ముద్దతా చేసి గాయాలపై రాసుకోవచ్చు. చర్మ సంబంధ సమస్యలు ఉన్న వారు ఈ పేస్ట్‌ని లేపనంలా చేసుకోవచ్చు. మలబద్ధకం, రక్తహీనత, హైబీపీలాంటి ఉన్న వారు వీటిని వండుకుని తినడం వల్ల ఉపయోగకరంగా ఉంటుంది.

**సీతమ్మవారి జడగంటల పూలు :**

సీతమ్మవారి జడగంటల పూలను సెలోసియా పూలనీ అంటారు. దృష్టి లోపాలకు ఇవి మందులా పని చేస్తాయి. కళ్లు ఎర్రగా మారడం, గ్లూకోమా, క్యాటరాక్ట్‌లు, హై బీపీ.. తదితర జబ్బులకు ఇది ఔషధంగా పని చేస్తుంది. పశ్చిమ, మధ్య ఆఫ్రికా దేశాల వారు ఈ పూలు లేతగా ఉన్నప్పుడే కోసేసి సూపులు తయారు చేసుకుని తాగుతారు కూడా.

ఈ పూలతో పాటు బతుకమ్మను అలంకరించేందుకు లిల్లీలు, మల్లెలు, గడ్డిపూలు, మందారాల లాంటి వాటిని వాడుతుంటారు. అలాగే గన్నేరు, తామర, దోస, బీర పూలు.. లాంటి స్థానికంగా అందుబాటులో ఉండే అన్ని పూలనూ వాడుతుంటారు. ప్రతి పువ్వుకు ప్రత్యేక గుణాలుంటాయి.

# రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉండాలంటే ఏమి చేయాలి ?

తిన్న తర్వాత మీ రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరిగితే, మీరు మీ జీవితంలో కొన్ని కొత్త మార్గాలను అనుసరించాలి. భోజనం తర్వాత రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని నియంత్రించడానికి మనం కొన్ని ప్రభావవంతమైన మార్గాలను అనుసరించాలి.

తిన్న తర్వాత మీకు తరచుగా నీరసంగా అనిపిస్తుందా? అవును అయితే, ఇవి పోస్ట్ లంచ్ బ్లడ్ షుగర్ స్పైక్ వల్ల కలిగే లక్షణాలు అని మీరు తెలుసుకోవాలి. భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరగడం అనేది మధుమేహం లేని వ్యక్తులలో కూడా ఒక సాధారణ విషయం.

అయితే, ఇది మీకు మధుమేహం వచ్చే ప్రమాదం ఉందనడానికి సంకేతం కావచ్చు. మీ ఆరోగ్యాన్ని ఎలా నిర్వహించాలో తెలుసుకోవడం ముఖ్యం. మీరు తినే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

మీ బ్లడ్ షుగర్ స్పైకింగ్ నుండి నిరోధించడానికి కీ ఆహారం మరియు శారీరక శ్రమపై దృష్టి పెట్టడం. భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి ఇక్కడ కొన్ని ఉపయోగకరమైన చిట్కాలు ఉన్నాయి.

**పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినండి**

ఫైబర్ ఒక రకమైన కార్బోహైడ్రేట్. ఇది శరీరంలో త్వరగా కరగదు. కాబట్టి దీని వినియోగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై పెద్దగా ప్రభావం చూపదు. ఎందుకంటే ఇది చాలా తక్కువ చక్కెరను ఉత్పత్తి చేస్తుంది.

సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. కాబట్టి మీరు అతిగా తినకండి. అదనంగా, మీరు అదనపు కేలరీలు లేదా ఎక్కువ చక్కెరను తినరు.

**తిన్న వెంటనే పడుకోకూడదు**

చాలా మంది తిన్న వెంటనే ఏమీ చేయలేని బద్ధకం కారణంగా పడుకుంటారు. తిన్న వెంటనే పడుకోవడం లేదా కూర్చోవడం వల్ల మీ బ్లడ్ షుగర్ త్వరగా పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మీరు ఇలా చేసినప్పుడు, మీ కండరాలు అదనపు గ్లూకోజ్‌ను రక్తప్రవాహంలోకి బదిలీ చేయలేవు.

అదనంగా, ఈ అలవాటు జీర్ణ సమస్యలను ప్రోత్సహిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడానికి, తిన్న తర్వాత కాసేపు నెమ్మదిగా నడవడం మంచిది. గ్లూకోజ్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ఇది గొప్ప మార్గం.

**భాగం నియంత్రణను ప్రాక్టీస్ చేయండి**

భోజనం తర్వాత షుగర్ స్పైక్‌లను నివారించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీరు ఎంత తినేవారో పరిమితం చేయడం. చిన్న భోజనం రోజుకు చాలా సార్లు తినండి. అయితే ఒకేసారి ఎక్కువగా తినకూడదు.

అందుకే మీ బ్లడ్ షుగర్ మొదటి స్థానంలో పెరుగుతుంది మరియు బరువు పెరుగుతుంది. మీరు తక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటే, మీ రక్తంలో చక్కెర



సమతుల్యంగా ఉంటుంది మరియు ఆకస్మిక హెచ్చుతగ్గులు ఉండవు.

**తక్కువ గ్లైసెమిక్ ఆహారాలు తినండి**

తక్కువ గ్లైసెమిక్ ఆహారాలు మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నేరుగా ప్రభావితం చేసే ఆహారాలు. మీకు మధుమేహం లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నట్లయితే, మీరు మీ ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలను ఎక్కువగా చేర్చుకోవాలి.

అధ్యయనం ప్రకారం, ఆహారం యొక్క గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది, మీ రక్తంలో చక్కెర నెమ్మదిగా పెరుగుతుంది. మీరు పిజ్జా, బ్రెడ్ లేదా అన్నం వంటి అధిక-గ్లైసెమిక్ ఆహారాల నుండి మిమ్మల్ని మీరు దూరంగా ఉంచుకోలేకపోతే, మీరు ఎంత తింటున్నారో గుర్తుంచుకోండి. అధిక గ్లైసెమిక్ ఆహారాలు తినడం వల్ల శరీరంలో ఎక్కువ చక్కెర విడుదల అవుతుంది. ఇది అకస్మాత్తుగా వచ్చే చిక్కులు మరియు సమస్యలకు దారితీస్తుంది.

**అల్పాహారం మానేయకండి**

అల్పాహారం రోజులో ప్రధాన భోజనం. సాధారణంగా, రాత్రి భోజనం మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని ప్రజలు అనుకుంటారు, కానీ అది అలా కాదు. అల్పాహారం నుండి మధ్యాహ్న భోజనం వరకు స్నాక్స్ వరకు, రోజులో మీరు తినే ప్రతిదీ మీ రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది.

నిజానికి, అల్పాహారం దాటవేయడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు తదుపరి భోజనంలో మరింత వేగంగా పెరుగుతాయి. మీ అల్పాహారంలో ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులను చేర్చడానికి ప్రయత్నించండి.

**రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి**

మీ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం చాలా ముఖ్యం. మధుమేహ వ్యాధిగ్రస్తులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. మీకు మధుమేహం ఉన్నప్పుడు, స్పైక్‌కి కారణమేమిటో మరియు స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

కాబట్టి, మధుమేహం ఉన్నప్పుడు ఏమి తినాలి మరియు ఏమి తినకూడదు అనే విషయంలో మీరు జాగ్రత్తగా ఉండాలి. ఆకస్మిక ఒడిదుడుకులను నివారించడానికి మీరు దానిని సమయానికి నియంత్రించవచ్చు. పైన ఇవ్వబడిన ఈ చిట్కాలు మీకు సహాయపడినప్పటికీ, మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

## ఇటీవలే బాధ్యతలు తీసుకున్నా.. బాధ్యురాలిని అవుతానా? బదిలీ వేటుపై ఐఏఎస్ శ్రీదేవి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తనను బదిలీ చేయడంపై ఐఏఎస్ అధికారిణి టి.కె.శ్రీదేవి ట్విటర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. "కేంద్ర ఎన్నికల సంఘం పర్యటనకు 3 రోజుల ముందే వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా నేను బాధ్యతలు తీసుకున్నా. ఇటీవలే బాధ్యతలు తీసుకుంటే ఆ శాఖ పనితీరుకు నేను బాధ్యురాలిని అవుతానా?" అంటూ ఆమె ప్రశ్నించారు.

కాగా, రాష్ట్రంలో ఎన్నికల వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న 20 మంది అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసిన సంగతి తెలిసిందే. వారిలో నలుగురు కలెక్టర్లు, హైదరాబాద్ సహా ముగ్గురు పోలీసు కమిషనర్లు, 10 మంది ఎస్పీలు, ఆబ్కారీశాఖ డైరెక్టర్, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్, రవాణాశాఖ కార్యదర్శి ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు వారికి ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవహారాల పర్యవేక్షణలో పనితీరు సంతృప్తికరంగా లేకపోవటంతోనే ఆయా అధికారులను విధుల నుంచి తప్పించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి నాలుగు లేఖలను పంపించింది.

## చికెన్ బిర్యానీ రూ.140.. టిఫిన్ రూ.35



శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల ప్రచార ఖర్చులను కచ్చితంగా లెక్కించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సభలు, సమావేశాల నిర్వహణకు అయ్యే ఖర్చులు, కార్యకర్తలకు కాఫీ, టీ, టిఫిన్, బిర్యానీల కోసం చేసే వ్యయాన్ని అభ్యర్థులు గతంలో తక్కువగా చూపించేవారు. అందుకు ఆస్కారం లేకుండా ఈసారి ఎన్నికల అధికారులు ధరల జాబితాను రూపొందించారు. దాని ఆధారంగానే ఖర్చులను లెక్కించనున్నారు. నీళ్ల ప్యాకెట్ నుంచి మొదలుకుని, సభలు, సమావేశాల్లో ఏర్పాటు చేసే భారీ బెలూన్లు, ఎల్‌ఈడీ తెరలకు సైతం ధరలను నిర్ణయించారు. ఒక్కో బెలూన్‌కు రూ.4 వేలు, ఎల్‌ఈడీ తెరకు రూ.15 వేలను రోజు అద్దెగా పరిగణిస్తారు. ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహిస్తే పట్టణ ప్రాంతాల్లోనైతే రోజుకు రూ.15 వేలు అభ్యర్థి తన ఖర్చులో నమోదు చేయాలి. ఎన్నికల సంఘానికి అభ్యర్థి సమర్పించే ఎన్నికల వ్యయంలో కుర్చీలు, టేబుళ్లు, వాహనాల కిరాయి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారుల పారితోషికం వివరాలూ ఉండాలని స్పష్టం చేశారు.

**2014తో పోలిస్తే వ్యయ పరిమితి పెంపు**

ఎన్నికల్లో అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నా.. అత్యధిక మంది ఎన్నికల సంఘం నిర్ణయించిన పరిమితి లోపే లెక్కలు చూపిస్తున్నారు. ఈ పరిమితిని పెంచితే కొంతైనా అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని భావించిన కేంద్ర ఎన్నికల సంఘం అభ్యర్థుల వ్యయాన్ని 2022లో పెంచింది. 2014లో ఎంపీ అభ్యర్థి పరిమితి గరిష్ఠంగా రూ.75 లక్షలు ఉండగా, 2022లో ఆ మొత్తాన్ని రూ.90 లక్షలకు పెంచింది. ఎమ్మెల్యే అభ్యర్థుల వ్యయాన్ని రూ.28 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచింది. ఎనిమిదేళ్ల వ్యవధిలో పెరిగిన ఓటర్ల సంఖ్య, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని వ్యయ పరిమితిని పెంచింది.

## శివశక్తి ఫ్రెండ్స్ దశమి ఉత్సవాల క్యాలెండర్ ఆవిష్కరించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శివశక్తి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించే 29వ దసరా నవరాత్రి మహోత్సవ వేడుకలకు సంబంధించిన క్యాలెండర్ ను గురువారం అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవీశరన్నవరాత్రులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 25 వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. స్థానిక రింగ్ రోడ్డులోనున్న డివిఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివశక్తి ఫ్రెండ్స్ కమిటి సభ్యులు పీలా రాముడు , కాండ్రేగుల అప్పలనాయుడు, పెంటకోట సత్యనారాయణ, పెంటకోట వరప్రసాద్, మద్దాల భీమేష్, బుద్ధ జగన్, పెంటకోట శివరాం, కొణతాల గణేష్, బుద్ధ రాజా, బొడ్డెడ గిరీష్, పెంటకోట గిరిబాబు, పీలా సోంబాబు, పెంటకోట హేమ, పెంటకోట సంతోష్, విల్లూరి హరి తదితరులు పాల్గొన్నారు.

## హమాస్ 'నరమేధం'పై బైడెన్ ఆవేదన





వాషింగ్టన్: ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చిన్న పిల్లల తలలను తెగ్గోసే చిత్రాలను చూస్తానని జీవితంలో ఎన్నడూ ఊహించలేదని వ్యాఖ్యానించారు. దీన్ని అత్యంత పాశవికమైన దాడిగా అభివర్ణించిన ఆయన.. జీవితంలో అత్యంత ఘోర కలిని చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు.. పౌరులపై భీకర దాడులు చేసిన విషయం తెలిసిందే. హమాస్ వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతి దారుణంగా చంపేశారని ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) ప్రకటించిన నేపథ్యంలో బైడెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది.

బైడెన్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం అధికారి ఒకరు వివరణ ఇచ్చారు. హమాస్ ఘోరాలకు సంబంధించిన చిత్రాలను అధ్యక్షుడు స్వయంగా చూడలేదని తెలిపారు. అయితే, ఇజ్రాయెల్‌లో వారు సృష్టిస్తున్న విధ్వంసానికి సంబంధించి అందిన నివేదికల ఆధారంగానే ఆయన స్పందించారని వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో పలువురు అమెరికా పౌరులు మరణించినట్లు బైడెన్ ధ్రువీకరించారు.

**ఇరాన్.. జాగ్రత్త!**

మరోవైపు బైడెన్ అమెరికాలోని యూదుల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే హమాస్‌కు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను సైతం హెచ్చరించినట్లు బైడెన్ వారికి వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను మరింత తీవ్రం చేయొద్దని.. ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో నిరంతరం వాకబు చేస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. యూదు ప్రజల భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. దీనికోసం నిరంతరం ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తామని చెప్పారు.

**చేతులకు సంకెళ్లు వేసి చంపేశారు.. 'జాంబీ'ని తలపించిన హమాస్ నరమేధం**

**22 మంది అమెరికన్లు మృతి..**

మరోవైపు హమాస్ దాడిలో దాదాపు 22 మంది అమెరికన్లు ప్రాణాలు కోల్పోయినట్లు శ్వేతసౌధం బుధవారం ప్రకటించింది. మరో 17 మంది ఆచూకీ తెలియాల్సి ఉందని వెల్లడించింది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అగ్రరాజ్య జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవన్ తెలిపారు. హమాస్ చేతిలో కొంత మంది బందీలుగా కూడా ఉన్నారని చెప్పారు. అయితే, బందీలను విడిపించేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నామని అంతకుముందు బైడెన్ కూడా వెల్లడించారు. దానికోసం ప్రత్యేకంగా నిపుణులు పనిచేస్తున్నారన్నారు.

## ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం'.. హమాస్ కమాండర్



ఇజ్రాయెల్ ఒక్కటే తమ లక్ష్యం కాదని, యావత్ ప్రపంచాన్ని తమ చట్టం కిందకు తీసుకొస్తామని హమాస్ హెచ్చరిస్తోంది. గాజాపై యుద్ధం కొనసాగుతున్న వేళ.. ఈ వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.

ఓవైపు గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా.. హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కన్పిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు.

హమాస్ కమాండర్ మహమౌద్ అల్ జహార్ మాట్లాడిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహార్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కన్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ వీడియోలో జహార్ మాట్లాడుతూ.. "ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు ఇంకెక్కడా చోటుచేసుకోకూడదు" అని అన్నాడు.

**యుద్ధ విస్తరణకు సంకేతమా?**

హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహార్ వీడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐరాస ఆందోళన వ్యక్తం చేస్తోంది.

కాగా.. ఈ వీడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీ చేశారు. హమస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం.. త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే.. ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.

## ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం



**విజయనగరం:** దేశంలో ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం ఏర్పడుతుందని.. పేద, ధనిక అనే అంతరాలు తొలగిపోతాయని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. అందుకను గుణంగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలు సాగుతున్నాయని చెప్పారు. పేద వర్గాలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోటరీ - లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్లో జరిగిన విద్యాభేరి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత భరతమాత, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం చిత్రపటాల వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వందేమాతర ప్రార్థన గీతం అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ... విద్యతోపాటు, చిన్ననాటి నుంచే ఉన్నత విలువలు



అందించాలన్న సదుద్దేశంతో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా లీడ్ ఇండియా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. చదువుతోపాటు క్రమశిక్షణ, ఒక లక్ష్యం ఏర్పరిస్తే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుతారన్న మంచి ఉద్దేశంతో సంస్థ ఫౌండర్ డాక్టర్ సుదర్శన ఆచార్య వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. విజయనగరం లోనూ సంస్థ సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. అందరిలోనూ ఇటువంటి ఆలోచన రావాలన్నారు. విద్య విషయంలో సమయం, వయసు చాలా ముఖ్యమన్నారు. ఒక లక్ష్యం ఏర్పరచుకొని నిరంతరం శ్రమిస్తే దేనినైనా సాధించవచ్చునని తెలిపారు. ఎమ్మెల్యేగా చేయాలన్న సంకల్పం తనను నిరంతరం శ్రమించేలా చేసిందని చెప్పారు. తాను 63 ఏళ్ల వయసులో నీటి మీద తేలియాడే ఆసనం నేర్చుకొని, గంటపాటు ప్రదర్శన ఇచ్చానని చెబుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మరింత మందికి తెలియజేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ ఎంబీ సుదర్శన ఆచార్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైసీపీ యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్, ఎస్.ఎన్ రెడ్డి, నీతా, డాక్టర్ వెంకటేశ్వర రావు, సుబ్బరాజు, సూర్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మెస్‌ని పరిశీలించిన రిజిస్ట్రార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు హాస్టల్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజన నాణ్యతను పరిశీలించారు. స్వయంగా విద్యార్థులతో కలసి భోజనం చేసారు. విద్యార్థులకు అందిస్తున్న భోజం నాణ్యత తెలుసుకున్నారు. భోజనం వండటానికి సరఫరా చేసే వస్తువుల నాణ్యత నుంచి వండి, వడ్డించే వరకు తీసుకుంటున్న చర్యలను ఆయన గమనించారు. వస్తువుల సరఫరా విషయంలో ఎటు వంటి రాజీ పడవద్దని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించే విధంగా సిబ్బంది పనిచేయా లన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులనుంచి పలు సూచనలు ఆయన స్వీకరించారు. మెస్‌లలో నాణ్యత ప్రమాణాలను మరింత పెంపుదల చేసే విధంగా కృషిచేస్తామన్నారు. విద్యార్థులు నేరుగా తమ దృష్టికి వారి సమస్యలను తీసుకురావచ్చునని చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ డాక్టర్ జి.వీర్రాజు, డాక్టర్ కె.శ్రీమన్నారాయణ, డాక్టర్ ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ఘోర రైలు ప్రమాదం

### పట్టాలు తప్పిన నార్త్-ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ ఐదు కోచ్‌లు



బీహార్: బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి భారీ రైలు ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఢిల్లీ నుంచి వస్తున్న 12506 ఆనంద్ విహార్ కామాఖ్య నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నంబర్ 12506లోని ఐదు కోచ్‌లు బక్సర్ జిల్లా సమీపంలో పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లుగా తెలుస్తోంది.

ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి కామాఖ్య వరకు నడుస్తున్న రైలు నంబర్ 12506 నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని 5 కోచ్‌లు బుధవారం రాత్రి బీహార్‌లోని బక్సర్ సమీపంలో పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడినట్లు సమాచారం. దానాపూర్ రైల్వే డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో 12506 నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారి తెలిపారు.

ఈస్ట్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి కామాఖ్య వరకు నడుస్తున్న రైలు నంబర్ 12506 నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు బుధవారం రాత్రి 9.35 గంటలకు దానాపూర్ డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయని తెలిపారు. ప్రమాద వార్త తెలియగానే వైద్యబృందం, అధికారులతో ప్రమాద సహాయ వాహనం ఘటనా స్థలానికి బయలుదేరిందని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు ప్రస్తుతానికి ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రైల్వే హెల్ప్‌లైన్ నంబర్లను విడుదల చేసింది.

## డీ జే సౌండ్ అశ్లీల నృత్యాలతో గణేష్ నిమజ్జనం

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలోని మేడివాడ మేజర్ పంచాయతీ గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు డిజె సౌండ్, అశ్లీల నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమం ఊరంతా కూడా నిర్వహిస్తూ రాత్రి అర్ధరాత్రి దాటినా సరే ఊరేగింపుని డిజె సౌండ్ ని ఆపలేదు, హుద్రోగులు చిన్నారులు ఇబ్బందులకు గురయ్యారు ఇది లా ఉండగా నిర్వాహకులు అమ్మాయిలను, హిజ్రాలను తీసుకువచ్చి నేల నృత్యాలు నిర్వహించారు. ఒక దశలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసులు వాటిని నివారించేందుకు ప్రయత్నిస్తుండగా నిర్వాహకులు వాళ్ళపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమం పోలీస్ లే చేసుకోండని, మేము వెళ్ళిపోతాం అంటూ మైక్ లో ప్రచారం కూడా చేశారు. ఈ విషయం తెలుసుకున్న రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర రావు సిబ్బందితో కలిసి మేడివాడ వెళ్లి ఆరుగురు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

సిస్టి శేషుబాబు, గర్లే నాయుడు బాబు, పెంటకోట సతీష్, కుంచంగి సత్యన్నారాయణ, మజ్జి దేవీరాం గొర్లె శేషు బాబులపై కేసు నమోదు చేసారు వీరిలో పాఠశాల కమిటీ చైర్మన్ కూడా ఉండడం విచారకరం. అయితే ద్వితీయ శ్రేణి నిర్వాహకులను మాత్రమే అరెస్టు చేశారని చర్చించుకోవడం విశేషం.

# బ్యాంక్ లాకర్ లో వీటిని పెట్టడం నిషేధం!



మనలో చాలా మంది బ్యాంక్ లాకర్లను వినియోగిస్తుంటారు. విలువైన బంగారం వస్తువులు, డాక్యుమెంట్ల కోసం ఎక్కువ మంది వీటిని తీసుకుంటూ ఉంటారు. కొందరు కరెన్సీ నోట్ల కట్టలను సైతం ఉంచుతారు. లాకర్ నిబంధనలను ఆర్ బీఐ ఇటీవల సవరించింది. ఈ మేరకు కస్టమర్లతో నూతన లాకర్ ఒప్పందం చేసుకోవాలంటూ, 2023 డిసెంబర్ 31 వరకు గడువు ఇచ్చింది. చట్టబద్ధమైన వాటి నిల్వ కోసమే బ్యాంక్ లాకర్ వినియోగించుకోవాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అందుకని లాకర్ వినియోగదారులు, నిబంధనల మేరకే నడుచుకోవాలి.

నిబంధనల ప్రకారం ఆభరణాలు, డాక్యుమెంట్లను లాకర్లలో పెట్టుకోవచ్చు. కానీ, నగదును ఉంచకూడదు. అలాగే, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ వంటి వాటిని కూడా లాకర్లలో పెట్టకూడదు. పాడైపోయే పదార్థాలు, రేడియోధార్మికత కలిగినవి ఉంచకూడదు. బ్యాంక్ కు కానీ, బ్యాంక్ కస్టమర్లకు కానీ హాని కలిగించే రసాయనాలు, మెటీరియల్ ను సైతం పెట్టకూడదు.

లాకర్ లో పెట్టడానికి అనుమతి ఉన్నవి కూడా జాగ్రత్తగా పదిల పరచుకోవాలని లాకర్ నిబంధనలు సూచిస్తున్నాయి. డాక్యుమెంట్లు అయితే లామినేట్ చేసి పెట్టుకోవాలి. జ్యుయలరీ అయితే ప్లాస్టిక్ లేదా మెటల్ బాక్సుల్లో పెట్టి ఉంచుకోవచ్చు.

లాకర్ లో ఉంచినవాటికి నష్టం ఏర్పడితే అన్ని సందర్భాల్లోనూ బాధ్యత బ్యాంకులపై వేయడానికి కుదరదు. బ్యాంకు నిర్లక్ష్యం, ఉద్యోగుల మోసం వల్ల నష్టం ఏర్పడితే పరిహారం పొందొచ్చు. దోపిడీ, అగ్ని ప్రమాదాల వంటి వాటి కారణంగా లాకర్ లో ఉంచిన వాటికి నష్టం జరిగితే పరిహారం పొందొచ్చు.

## అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఏఎస్సై కుమారుడికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏఎస్సై అర్.తులసీనాథ్, విశాఖపట్నం సిటీ సిసిఎస్ లో పని చేస్తూ,2021 సెప్టెంబర్ 4న అనారోగ్యంతో మృతి చెందారు. కారుణ్య నియామకం లో భాగంగా అతని కొడుకు అర్.హేరామ్ వెంకట నాథ్ కు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా నియామకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. కారుణ్య నియామకం క్రింద ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని, అంకితభావంతో పని చేస్తూ, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, పరిపాలన అధికారి(ఏ.ఓ) బి.శారద, సూపరింటెండెంట్ విజయ కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలు మహేంద్ర పాల్గొన్నారు.

# అఖిల భారతీయ మార్వారీ మహిళా సమ్మేళన్ ఆధ్వర్యంలో వంటల పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అఖిల భారతీయ మార్వారీ మహిళా సమ్మేళన్ ఆధ్వర్యంలో విశాఖలో గురువారం హోటల్ దసపల్లాలో గురువారం మహిళలకు ప్రత్యేక వంటల పోటీలు నిర్వహించారు.అల్కాస్ కిచెన్ అకాడమీ సౌజన్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు ఏభైమంది మహిళలు పాల్గొని తమ పాకశాస్త్ర ప్రావీణ్యంతో మెప్పించారని అఖిల భారతీయ మార్వారీ మహిళా సమ్మేళన్ అధ్యక్షురాలు ఉమా డాగా,కార్యదర్శి అనుపమ,కోశాధికారి అర్చన తెలిపారు.వంటకు కావాల్సిన వస్తువులన్నీ తాము అందచేశామని కేవలం న్యాయనిర్ణేతల ముందు తమ ప్రతిభతో రుచికరమైన ఆహారాన్ని తయారుచేసి మెప్పించాలని తెలిపారు. మహిళల్లో దాగున్న పాకశాస్త్ర ప్రావీణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని పోటీల్లో గెలుపొందినవారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతి అందజేశారు మొదటి స్థానం japanees Roll విజేతకు Nisha kundalia,2nd place Pizaa pocket kusumjaim,3Rd place Pratibha jadhav ,anu suruna బహుమతులు అందజేశారు.

# 16వ తేదీ నుండి ఈవీఎం, వివి పెట్టెలు తనిఖీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 16వ తేదీ నుండి ఈవీఎంలు, వి.వి.పేట్లు ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి) చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, కంట్రోల్ యూనిట్ల పరిశీలనకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకరి చొప్పున హాజరు కావాలన్నారు. ఈవీఎంలు కంట్రోల్ యూనిట్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో బెల్ ఇంజనీర్లు ప్రదర్శిస్తారని చెప్పారు. పర్యవేక్షక అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. ఎస్పీ కార్యాలయం వద్ద గల గోడౌన్ లో కట్టుదిట్టమైన భద్రత మధ్య పరిశీలన జరుగుతుందన్నారు. ఈ తనిఖీ సుమారు 30 రోజులు వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీకి హాజరయ్యేందుకు జిల్లా రాజకీయ పార్టీలు అద్యక్షులు.వారు సూచించిన వారికి మాత్రమే ఐడెంటి కార్డు అందించడం జరుగుతుందని తెలిపారు, గత మూడు నెలలుగా జరుగుతున్న, సమగ్ర ఓటర్ సర్వే, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, ఓటర్ లిస్టులు రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని వాటిపైన వెరిఫికేషన్ చేసి, అభ్యంతరాలు ఉంటే, వ్రాత పూర్వకంగా మా దృష్టికి కానీ,లేదా డిఆర్వో, ఆర్డిఓ లకు తెలియచేయాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవి కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి) ఆర్.శంకరరావు (సిపిఎం) ద్వారపురెడ్డి పరమేశ్వరరావు (బిజెపి) కొణతాల హరినాథ్ (ఆప్) తదితరులు హాజరయ్యారు.

# కాఫీ రైతులకు మద్దతు ధర ప్రకటించాలి




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకువాలీ గిరిజన భవనం లో ఈ రోజు కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షులు జి. చిన్న బాబు మాట్లాడుతు ఏజెన్సీ 11 మండలల్లో కాఫీపళ్ళు కోత సీజన్ ప్రారంభం అయ్యింది. ఐ. టి.డి.ఏ లో కాఫీ పళ్ళు కొనుగోలు చేయడానికి ప్రత్యేక జి. సి.సి సంస్థ ఉన్న ఇప్పటి వరకు కనీస మద్దత్తు ధర ప్రకటించక పోవడం చాలా దారుణం. గత సంవత్సరం కాఫీ పళ్ళు సీజన్ రాకుండా ముందే అగస్టు నెలలోనే ధర ప్రకటించిన ఐ.టి.డి.ఏ అధికారులు ఈ సంవత్సరం పళ్ళు కోత సీజన్ ప్రారంభం అయిన కూడ ధర ప్రకటించక పోవడం వలన రైతులు ఎవరికీ, ఎంత ధరకు అమ్మల్లో తెలియక దళారుల చేతుల్లో మోస పోతున్నారు. దళారు వ్యవస్థను అరికట్టలి.గతంలో కిలో పార్చిమెంట్ కాఫీ 270/- చెర్రీ 135/- లకు కొనుగోలు చేసారు. ఈ సంవత్సరం కనీసం కిలో కాఫీ పళ్ళు పచ్చివి 100/- రూపాయలకు పార్చిమెంట్ 500/-రూపాయలు కు చెర్రీ కాఫీ 270/- లకు కొనాలి.ప్రయివేట్ సంస్థలైన నాంది కూడ కిలో పళ్ళు కాఫీ 100/- రూపాయలకు తగ్గకుండా కొనాలి.రైతులకు బకాయి పడ్డ 60కోట్లు డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఈ సంవత్సరం కాఫీ నాటుకున్న రైతులకు చెల్లించాల్సిన డబ్బులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి.జి.సి. సి నుండి రైతులకు వడ్డీ లేని రుణాలు 50,000/- ఇవ్వాలి. ప్రతి రైతుకు పల్పింగ్ మిషన్, ఇండివిడ్యుయల్ అల్యూమినియం నిచ్చెనలు ఇవ్వాలి. ఆర్గానిక్ సర్టిఫికెట్ ప్రతి రైతుకు ఇవ్వాలి. రైతులకు నేరుగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి.ఈ రోజు జగనన్న సురక్ష అని అంగు అర్భటలు చేస్తున్న ఐ. టి. డి ఏ అధికారులు మినిస్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు కాఫీ రైతులకు మద్దత్తు ధర కల్పించుట మీద ఎందుకు స్పందించటం లేదు అని ప్రశ్నించారు. ఈ డిమాండ్స్ పరిష్కారించక పోతే కాఫీ రైతులతొ ఐ.టి.డి ఏ లో కాఫీ రైతులతొ ఆందోళన చేస్తామని డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కాఫీ రైతుల మండల కార్యదర్శి Ch. గురుమూర్తి గిరిజన సంఘం అధ్యక్షులు జి బుజ్జి బాబు నాయకులు నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# సోహం ఆశ్రమంలో వైభవంగా మృత్యుంజయ హోమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో భట్లపూడి గ్రామం ఆంజనేయస్వామి గుడి వెనక కొండపైన శివాలయం వద్ద సోహం ఆశ్రమంలో లోక కల్యాణార్థం 90 రోజులపాటు నిర్విరామంగా చేపట్టిన మహా మృత్యుంజయ హోమం ముగింపులో గంగా గురువారం పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. కాశీ పీఠాధిపతులు అజ్ఞ మేరకు జులై 14ను ప్రారంభమైన యాగం, అక్టోబర్ 11వ తేదీ వరకు దిగ్విజయంగా జరిగింది. కార్యక్రమంలో పట్టణ, మండల పరిసర ప్రాంతాల నాయకులు స్థలదాత, ప్రస్తుత సర్పంచ్, గొంతిన సత్యారావు, కాండ్రేగుల రామకృష్ణ, సోహం ఆశ్రమం నిర్వాహకులు రవికుమార్, కాండ్రేగుల దీనబంధు, పూడి గంగరాజు, ఎల్లపు గణేష్, ప్రసాద్ భక్తులు మహిళలు అశేషంగా పాల్గొన్నారు. స్వామి ప్రసాదాన్ని, ఆశీర్వాదాన్ని స్వీకరించారు.

# మార్చిన రైళ్ల వివరాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేకేలైన్‌లోని మనబార్-జరాతి స్టేషన్ల మధ్య కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో భద్రతా జాగ్రత్తలను గమనిస్తూ, కోచింగ్ రైళ్లు ట్రాక్‌పై నడపడానికి అనుమతించబడవు. అందువల్ల ఈ క్రింది రైళ్లు క్రమబద్ధీకరించబడిన ముగింపు మరియు మూలం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. 12.10.2023 నుండి 14.10.2023 వరకు భువనేశ్వర్ నుండి బయలుదేరే రైలు నెం. 18447 భువనేశ్వర్-జగ్దల్‌పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది మరియు 13.10.2023 నుండి 15.202310 వరకు కోరాపుట్ నుండి భువనేశ్వర్‌కు బయలుదేరుతుంది. అందువల్ల కోరాపుట్ - జగదల్‌పూర్ మధ్య సర్వీసు లేదు.
2. 12.102023 నుండి 14.10.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18514 విశాఖపట్నం-కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్‌లో షార్ట్ టర్మినేట్ చేయబడి, 18513గా కోరాపుట్ నుండి విశాఖపట్నంకు 13.10.12023 నుండి 2023 వరకు తిరిగి వస్తుంది. అందువల్ల కోరాపుట్ - కిరండూల్ మధ్య ఎటువంటి సేవ లేదు.
3. 13.10.2023 నుండి 15.10.2023 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 08551 విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ అరకులో షార్ట్ టర్మినేట్ చేయబడి, అరకు నుండి తిరిగి 08552గా విశాఖపట్నంకు 13.10.12023 నుండి 2023.10.2023 వరకు చేరుకుంటుంది.
4. 12.10.2023 నుండి 14.10.2023 వరకు హౌరా నుండి బయలుదేరే రైలు నం. 18005 హౌరా-జగ్దల్‌పూర్ సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ షార్ట్ టర్మినేట్ టిట్‌లాగఢ్ మరియు 13.10.2023 నుండి హౌరాకు 18006గా టిట్లాగఢ్ నుండి తిరిగి వస్తుంది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

## పేర్ల విజయ్ చంద్రని కలిసిన 20 వార్డు సీనియర్ నాయకులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్రని 20 వార్డు సీనియర్ నాయకులందరూ కలిసి శాలువాతో పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించడం జరిగింది.

ఇందులో వార్డ్ సీనియర్ నాయకులు ధర్మాల కన్నయ్య రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ బోర సుభాషిని కుమార్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బేరి రమాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దాసరి బాయ్, పిడింట్ల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), వై వేణుగోపాల్ రెడ్డి, పండ శ్రీనివాస్, మరడ ఎల్లయ్యమ్మ, వాకాడ కృష్ణారెడ్డి, ధర్మాల అప్పల రెడ్డి సత్యనారాయణ రెడ్డి (అబ్బు) గారు పాల్గొన్నారు.

# ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని గవరపాలెం 81 వ వార్డు పరిధిలో గల అరుంధతి నగర్ లో కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా పేద ప్రజల వద్దకు వైద్య బృందం తీసుకువచ్చి వైద్యం చేసే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే తగ్గుతుంది. అలాగే పేదవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించి అందరూ హృదయాల్లో చిరస్థాయిగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజలకు ప్రాథమికంగా ఉండే సమస్యలను గుర్తించి అవసరమైతే మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని అన్నారు. ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కాట్రాక్ట్ వంటి ఉచిత కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. వీరికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జోనల్ కమిషనర్ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు , మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అనే పథకం ద్వారా ప్రజల వద్దకే వైద్యం వలన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల యొక్క సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులకే తెలియజెప్పే అవకాశం కలుగుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ యల్లపు చంద్రమోహన్, దాడి ఈశ్వరరావు, పిలా రామచంద్రరావు, శిరపశెట్టి బాబి, కోరుమిల్లి ఆరుద్ర,కాండ్రేగుల సాంబశివరావు, మద్దాల భీమేష్, కోటిపల్లి శ్రీను,పెంటకోట కోదండపాణి, సూరి శెట్టి భాను, దాడి గిరి, కే ఉమా, పథకంశెట్టి గోపి, రేభక ఇంద్ర కుమార్, ఆడారి రవికుమార్, బుద్ధ శేఖర్,దాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖా మంత్రి జిల్లాలో పర్యటన

**విజయనగరం:** కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత(సోషల్ జస్టిస్ అండ్ ఎంపోర్మెంట్) శాఖ సహాయ మంత్రి ఎ. నారాయణస్వామి ఈ నెల 14 న జిల్లాకు రానున్నారు. 14వ తేదీన ఉదయం 10 గంటలకు విజయనగరం చేరుకొని కొత్తవలస మండలం మంగళపాలెం గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ 25 వ వార్షికోత్సవం లో పాల్గొంటారు. 11 గంటలకు రాజీవ్ క్రీడా ప్రాంగణం లో అదిప్ పథకం క్రింద దివ్యంగులకు ఉపకరణాలను పంపిణీ చేస్తారు. 3 గంటలకు విజయనగరం నుండి బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించడానికి జిల్లా అధికారులకు విధులను కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఉత్తర్వులను జారీ చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎంతదూరమైనా వెళ్తాం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతదూరమైనా వెళ్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులూ ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, విద్యావేత్తలతో అయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ళుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, అసుర పాలన తో పౌరుల నుంచి ప్రతిపక్షాల వరకూ అందరూ విసిగిపోయారన్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట రౌండ్ టేబుల్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పడికే మొదటి సమావేశం విశాఖ మహా నగరంలో నిర్వహించామని, రెండవ సమావేశం అనకాపల్లిలో నిర్వహించామన్నారు. తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, రాయల సీమ, శ్రీకాకుళం తదితర అన్ని ప్రధాన నగరాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

అసుర పాలనకు పరాకాష్టగా ప్రతిపక్ష నాయకులూ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును గత 35 రోజులుగా అక్రమంగా రాజమహేంద్రవరం జైల్లో రిమాండ్‌లో ఉంచారన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ అయన కుటుంబ సభ్యులు అభియోగం చేసిన విషయం తెలిసిం దేనన్నారు. దీనికి నిరసనగా తాము గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ప్రత్యక్ష నిరసనలు నిర్వహించామన్నారు. భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హెూమ్ శాఖామంత్రి, జాతీయ మానవ హక్కుల సంఘం, కేంద్ర విజిలెన్స్ కమిషన్ సహా అన్ని పెద్ద వ్యవస్థలకు స్వయంగా ఫిర్యాదు చేశామన్నారు. నెల రోజులకు పైగా తాము ఢిల్లీ లో ప్రత్యక్ష నిరసనలు చేశామన్నారు.

నన్నయ్య యూనివర్సిటీ పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు మాట్లా డుతూ ప్రజల్లో చైతన్యం కల్గించేం దుకు రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నా మన్నారు. అన్ని కళాశాలలు, యూనివర్సిటీల విద్యార్థులను నేరుగా కలిసి వారిని ఉత్తేజితులను చేయాల న్నారు. ఇం తమంచి కార్యక్రమం చేపట్టిన ఆడారి కిషోర్ కుమార్ నేటి యువతరానికి ఆదర్శనంగా నిలిచా రన్నారు. చోడవరం ఆర్చ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ప్రసాద్, మాట్లా డుతూ రాజ్యాంగ సవరణ చేసి, ప్రజా ప్రతినిధులను రీకాల్ చేసే విధా నాన్ని అమలు లోకి తేవాలన్నారు. తద్వారా తాము ఎన్నుకున్న నాయ కులూ తప్పులు చేస్తే వారిని పదవి నుంచి దింపే హక్కు ఓటర్లకు ఇవ్వాలన్నారు.

విద్యావేత్తల్లోనూ, విద్యార్థుల్లో అవ గాహనా కల్పించి రానున్న ఎన్నికల్లో ఎటువంటి తప్పిదాలు జరుగకుండా సమర్ధవంతులైన నాయకులను గెలిపించి, చట్టసభలకు పంపడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలన్నారు. అనకాపల్లి వేదికగా జరిగిన సమావేశంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు బుధ నాగజగదీష్, తదితరులు పాల్గొని తమ సంపూర్ణ నిరసనను తెలియ చేశారన్నారు. కార్యక్రమం లో జీవీ ఎంసీ టీడీపీ కార్పొరేటర్ నీల బాబు, అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి కోట్ని బాలాజీ, జై భీం పార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కారం వినయ్ ప్రకాష్, జనసేన నాయకులూ రామకృష్ణ, శ్రీను, కళ్యాణ్, జగదీష్, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ప్రెసిడెంట్ బొడ్డేడ అప్పారావు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, బీసీ ప్రెసిడెంట్ గుడాల సత్యనారాయణ,అనకాపల్లి జనసేన ప్రధాన కార్యదర్శి కళావతి, శాస్త్రవేత్త, విద్యావంతురాలు అనిత, వ్యవసాయ రంగ శాస్త్రవేత్త డా జయచంద్ర, ఏస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ సూదికొండ మాణిక్యాలరావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



19వార్డ్ పెద్ద వాల్తేర్ పలికిలవరి వీధి ఖాళీ స్థలంలో చెత్త పేరుకుపోయింది అక్కడ మహిళలు కంప్లైంట్ చేయటంతో ఇంఛార్జి సురాడా వెంకట లక్ష్మీ దాసు జేసీబీ పంపించి మొత్తం క్లియర్ చేయించటం జరిగింది. 19వ వార్డు కన్వీనర్ దాసరి పండరిబాయ్ (వేంకటేశ్వర స్వామి దేవస్థానం, పెద్ద వాల్తేర్, లాసన్స్ బే కాలనీ) **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

# జగనన్న లక్ష్యం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట లో జగనన్న సురక్ష కార్యక్రమం లో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. అందుకోసమే రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట లో జరుగు తున్న జగనన్న సురక్ష క్యాంప్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. సీఎం వై ఎస్ జగన్ చేపట్టిన వైద్య సేవలు గురించి అక్కడ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రజలు అందరు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం గా ఉండాలన్నారు దీనికి అధికారులు పూర్తి సహాయం సహకారం లు అందించాలని వారిని ఆదేశించారు ఈ కార్యక్రమం లో ఎం పీపీ పార్వతి తాతారావు జడ్పీటీసీ సూరిబాబు సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ జగత శ్రీను నూకునాయుడు తదితరులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్స్ అంగన్వాడీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 13న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి ఆరోజు మధ్యాహ్నం 2-00 గంటలకు మధురవాడలో బయలుదేరి విజయనగరంలో తన నివాసానికి చేరుకుంటారు. జిల్లాలో ఏర్పాటయ్యే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు స్వామీజీచే పురస్కారాలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** భారతీయ ఇస్రో శాస్త్రవేత్తలు ఇటీవల కాలంలో సాధించిన అపురూపమైన విజయాలను శ్లాఘిస్తూ వారిని ఉత్తరాధి మఠాధీశులు శ్రీసత్యాత్మ తీర్థస్వామీజీ చేతుల మీదుగా సన్మానించడమే కాక అపూర్వ ప్రశంసాపత్రాలను అందజేసారు. చాతుర్మాస్య కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఇస్రో శాస్త్రవేత్తలు పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.వాదిరాజ కట్టి, డా.రంగనాథ్.కె, డా.నగేష్, డా.రవీంద్ర, డా.సుబ్రహ్మణ్యన్ ఉడుపా, డా.మధుసూదనాచార్ ప్రభృతులను స్వామీజీ ఆశీర్వదించి దుశ్శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భగవంతుని అద్భుత సృష్టి కార్యక్రమాన్ని నేటి తరానికి పరిచయం చెయ్యడానికి శాస్త్రవేత్తల కృషి శ్లాఘనీయమని అన్నారు. చంద్రయాన్-3 విజయవంతంతో పాటు ఆదిత్య ఎల్-1 ను విజయవంతంగా ప్రయోగించిన బృందంలోని ప్రముఖులైన మధ్వమతానికి చెందిన శాస్త్రవేత్తలు ఉండటం గర్వించదగ్గ విషయమని, వీరు చేస్తున్న పరిశోధనలు మరింత విజయవంతం అవ్వాలని, అందుకు శ్రీమూలరామ దేవుని అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలన్న ఆకాంక్ష వ్యక్తం చేసారు. భగవంతుని సృష్టిలో అనేక ప్రత్యేకతలను మనం పురాణాల ద్వారా అవగాహన చేసుకున్నప్పటికీ నేటి తరానికి వాటి విషయాలను ప్రత్యక్షంగా చూపించడంలో శాస్త్రవేత్తల కృషి సర్వదా ప్రశంసనీయమని చెప్పారు. ప్రపంచ దేశాలలో భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్తలు అగ్రభాగాన నిలబడడమే కాక వారి నిరంతర శ్రమ, వృత్తి పట్ల అంకితభావానికి తోడు భగవంతుని కృప కూడా చేరినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని అనేక ఉదాహరణలతో స్వామీజీ ప్రసంగిస్తున్నప్పుడు సభలోని వారు కరతళాధ్వనులతో హర్షాన్ని వ్యక్తం చేసారు.

జయతీర్థ విద్యాపీఠ ప్రిన్సిపాల్, సుధా పండితులు సత్యధ్యానాచార్ కట్టి మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రవేత్తలలో మధ్వమతానికి చెందిన పలువురు ఉండడం ఆనందించదగ్గ విషయమని, అయితే వారి ప్రతిభను సమాజానికి వివరించే వేదిక లేకపోవడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు. కార్యక్రమంలో విద్యాపీఠ ఉపకులపతి పండిత రంగాచార్ గుత్తల్, పండిత విద్యాధీశాచార్ గుత్తల్, దివాన్ శశిఆచార్‌తో పాటు ప్రముఖ పండితులు మరియు కాకినాడ మధ్వసభ కమిటి అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, సంయుక్త కార్యదర్శి డా.పరశురామ్, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, రాచూరి సాయి, టంకశాల సత్యనారాయణమూర్తి, వెంకోబారావు, ఉదయగిరి శేషగిరిరావు, ఎన్.రవీంద్రనాథ్, శేషకుమారి, సబ్బిన్నీను నారాయణరావు, పత్రి వెంకటప్రసాద్, శ్రీనివాసరావు, నారాయణరావు, రామకృష్ణారావు, మారేమండ ఆనందరావు, న్యాపతి రవీంద్ర, ములబాగులు కాశీరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హనుమంతరావుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిన గొప్ప నాయకుడు జగనన్న అంటున్న అవంతి



భీమిలి, (విశాఖ సమాచారమ్): గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్చువల్‌గా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ప్రతీ పేదవాడి సొంతింటి కళ అయిన జగనన్న కోలనీ స్వగృహ ప్రవేశ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్వం ్యంలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో బాగంగా లొడగనివాని పాలెం సొంతిల్లు లేని 102 మంది పేద కుటుంబాలు కు ప్రభుత్వం నిర్మించిన జగనన్న ఇళ్ళు ను యంయల్ఏ అవంతి శ్రీనివాసరావు ,విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

అనంతరం అవంతి చేతులు మీదుగా జగనన్న ఇళ్ళు అర్హులు కు కొత్త వస్త్రాలు అందివ్వడం జరిగింది.

కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ నవరత్నాలు లో పేదలు అందరికి ఇళ్ళు పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సామూహిక గృహ ప్రవేశాలకు ఆహ్వానం పలుకు తోంది.ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రాష్ట్రం మొత్తం మీద 5 లక్షల గృహాల ప్రవేశం కి శ్రీకారం చుట్టడం జరిగిందని,అంతేకాక ఇంటి స్థలం దగ్గర నుంచి నిర్మాణం అయ్యేంత వరుకూ ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతీ పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిం దని, సిటీ ప్రాంతాల్లో అయితే నేమి పల్లెటూరు లలో పలు చోట్ల అద్దెలు కట్టుకోలేక,సంపాదన సరిపోక, కుటుంబ పోషణ కష్టమై బ్రతుకు బండిని లాగుతున్న ఎంతో మంది కలలో కూడా ఊహించని విధంగా చిరాస్థి రూపంలో సొంతింటి కళ నెరవేర్చడం జరిగిందని, ఆయన అందించిన ప్రతీ పథకంలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుం డా ఎలాంటి వివక్ష చూపకుండా అందించారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో 20 లక్షలు ఇళ్ళు పేదలకు అందిస్తే ఆయన కుమారుడైన జగనన్న 30 లక్షలు ఇళ్ళు సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ భవనం నిర్మాణాలు చేపట్టి జగనన్న కోలనీ లా కాకుండా ఏకంగా ఊళ్ళకు ఊళ్ళే నిర్మాణం చేపట్టిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని,అన్ని వర్గాల తో పాటు బుడుగు బలహీన వర్గాల వారికి అన్నింటా పెద్దపీట వేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఏదైతే పొందు పరిచారో వాటిని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత జగనన్నదే అని,ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు కావాలని అది జగనన్న కు ఉందని,విద్యా వైద్యం విషయంలో దేశంలో ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి గా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరిం చేలా పాలన అందించిన ఘనత ఆయనదే అని,రాబోయేది వైసిపి ప్రభుత్వం అని దానికి మీరంతా భాద్యత తో పని చేసి ఆయనకు గెలిపించాలని సొంతి ఇళ్ళు లేక అర్హత కలిగిన ఎవరైనా ఉంటే వారికి అందేలా నాయకులు అధికారులు చేయాలని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ - హౌసింగ్ పిడి పి. శ్రీనివాసరావు - కార్యనిర్వహక ఇంజనీర్ జి. సత్యనారాయణ - యంపిడిఓ లోవ రాజు - యంఆర్వో రామారావు - మండలం వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వినర్ లు గృహ సా రథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వహించరాదు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎం.డి.యు. వాహనాల ద్వారా సకాలంలో లబ్ధిదారులకు సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్య ప్రకాష్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు పద్మనాభం మండలంలో పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రేవిడి, రెడ్డిపల్లి గ్రామాల్లోని రేషన్ డిపోలను తనిఖీ చేశారు. సరుకుల నిల్వ కేంద్రాలను, రిజిస్టర్లను పరిశీలించారు. రేగిడి డిపోలో స్టాక్ సరిపడ లేకపోవడం, రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో పలువురు లబ్ధిదారులతో కాంతారావు మాట్లాడారు. పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని, తక్షణ చర్యలు చేపడతామన్నారు.

అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, మధ్యాహ్న భోజనం పథకాలను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. ఫోర్టిఫైడ్ రైస్, కోడిగుడ్లు, చెక్కిన్ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో సీడీపీవో శ్రీలత, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రావణ్, ఎంఈఓ షేక్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనకాపల్లి నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోంది. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నారు. ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు, దీర్ఘ రోగాలతో బాధపడుతున్న వారికి కూడా ప్రత్యేక వైద్యులు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేస్తున్నారు. కసింకోట మండలం వెదురుపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరిశీలించారు. అక్కడ వైద్యులతో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ శిబిరానికి వస్తున్న రోగుల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అవసరమైన వారికి కార్పొరేట్ వైద్యం అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు. ఈ శిబిర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. మిల్లెట్స్ తో తయారు చేసిన ప్రత్యేక వంటకాలను ఆయన రుచి చూశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్ 17 క్రికెటర్ సెలక్షన్స్ కు అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్ హాజరై విద్యార్థులను అభినందించారు. సెలక్షన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నాకర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ అనకాపల్లి గ్రామీణ ప్రాంతంలో ఎంతో మంది క్రీడాకారులు జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి క్రీడల్లో రాణించారని అన్నారు. ఈరోజు జరిగే సెలక్షన్స్లో ప్రతిభ కనబరిచి ఎక్కువమంది క్రీడాకారులు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఎంపిక అవ్వని క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మళ్లీ జరిగే సెలక్షన్స్ లో ఎంపిక అయ్యేవిధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. క్రీడాకారులకు ఎవరికైనా ఆర్థికంగా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సెలక్షన్ ప్రతినిధులు రత్నాకర్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. వివిధ గవర్నమెంట్ స్కూల్ వ్యాయామఉపాధ్యాయులు కర్రీ మహాలక్ష్మి నాయుడు, ఎస్.వి నరసింహం, మాటూరి నాగేశ్వరరావు, దాడి శ్యామ్, డివిఎస్ నాయుడు, కాంద్రేగుల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.


















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676